www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 94 మంగళవారం, ఆగస్టు 18, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## విద్య, వైద్య రంగాలకు
# అత్యంత ప్రాధాన్యం

● ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి ● విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది ● ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేశాం ● గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు ● వచ్చే ఏడాదికల్లా ఉస్మానియా సహా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం ● కార్పోరేట్ స్థాయిలో ఆస్పత్రుల నిర్వహణ ● సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 17 :** తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి



అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ. 2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు.తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు

మిగతా2లో...

## కళ్యాణ,షాదీముబారక్
# కొనసాగుతుంది

● గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు ● అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి ● దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం

మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



**హైదరాబాద్,ఆగస్టు 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్‌కు

మిగతా2లో...

## 22ఎ భూములపై
# ఆందోళన వద్దు

● అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది ● అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం ● నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం ● టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి ● ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం ● మీడియా సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి వివరణ



**హైదరాబాద్,ఆగస్టు 17 :** ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ..అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ

మిగతా2లో...

# తెలంగాణలో సర్ జాబితా విడుదల

- 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ
- 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు
- సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు
- ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల

2లో




# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం రాక

- ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు



**అమరావతి,ఆగస్టు 17 :** భోగాపురం అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు ప్రారంభం కావడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మిగతా2లో...



# సుప్రీంలో రాహుల్‌కు ఊరట

- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విచారణ నిలిపివేత

**న్యూఢిల్లీ,ఆగస్టు 17 :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టులో

మిగతా2లో...

## డబ్బులు దండుకోవడానికే
# నిషేధిత జాబితా

- ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా
- మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై హరీష్ ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్టు 17 :** రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ..

మిగతా2లో...

# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

2 లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు 17 :** జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. సోమవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల

మిగతా2లో...



## జార్ఖండ్ జంగ్.. 23వ రోజుకు
# విద్యార్థి ఆందోళన

సీఎం సోరెన్, రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మల దహనం

ఇక వ్యూహం మార్చుకుంటామన్న విద్యార్థి నేతలు

సర్కార్ దిగిరాకపోతే.. సీఎం రాజీనామాకే డిమాండ్

20న ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి పిలుపు

డిమాండ్లు నెరవేరుస్తారా.. రాజీనామా చేస్తారా

జార్ఖండ్ సీఎంకు విద్యార్థుల హెచ్చరిక..

హేమంత్, రాహుల్, తేజస్వీ యాదవ్ దిష్టిబొమ్మల దగ్ధం



2లో

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే,. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు.

టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి.2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని అన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? మీ కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి.. నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా.వాళ్లు అబద్దాలు చెప్పడం మాననంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటానని అన్నారు.మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ,షాదీముబారక్ కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం. వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.. పేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది. 12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం.. రోడ్ల మీద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న మీరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం అన్నారు. బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొన్ననే ట్యాంక్ బండ్ పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నామని మంత్రి వివరించారు.

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ఎలాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ఏలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ఏ నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమిషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమిషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ÷ల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు. మీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. ? స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముందు అడ్డగోలుగా భూములను 22ఎలో వేయడం, ఆ తర్వాత దాన్ని సరిచేయడానికి జీవోలు తెస్తాం, రివ్యూలు చేస్తాం అని డ్రామాలు ఆడటం ఎందుకు.. తప్పు జరిగినప్పుడు తక్షణమే ఆ భూములను 22ఏ నుంచి తొలగించాలి కానీ.. ఈ రివ్యూల పేరుతో కాలయాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి..? కమిషన్ల కోసమేనా..? అసలు ఈ ప్రాపర్టీలను అందులో ఎవరు పెట్టారు? కమిషన్లు తీసుకుని ఎవరు తొలగిస్తున్నారు..? దీనిపై తక్షణమే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 7, 2023 నుంచి భూములను ప్రొహిబిషన్ లిస్ట్ లో పెట్టి న వివరాలు ప్రభుత్వం వెంటనే వైట్ పేపర్ విడుదల చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పటిలోగా ఈ ఆస్తులన్నింటినీ దాని పరిధి నుంచి మినహాయించాలన్నారు .

# తెలంగాణలో సర్ జాబితా విడుదల

**హైదరాబాద్,ఆగస్టు 17:** తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ పక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు.

ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు.

ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు.

పరిశీలన పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ పక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# సుప్రీంలో రాహుల్‌కు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించకూడదని స్పష్టం చేసింది. రరాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ సుప్రీంలో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం రాక

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. చరిత్రాత్మక ఘట్టానికి భోగాపురం వేదికైందన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి తొలి ఇండిగో విమానం భోగాపురం విమానాశ్రయానికి చేరుకుందన్నారు. తొలి విమానం రాకతో ఏపీ.. కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఉత్తరాంధ్రకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం.. రాష్ట్రంలో కొత్త అవకాశాలకు బాటలు వేస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. యువత ఆశలు, ఆకాంక్షలకు ఈ విమానాశ్రయం రెక్కలు తొడుగుతుందని.. విద్య, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలకు మరింత ఊతమిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్ పోర్టు కీలకంగా మారనుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చరిత్రాత్మక కొత్త ఆరంభమని.. ఉత్తరాంధ్రకు కొత్త గేట్‌వేగా అవతరించనుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఏపీ కొత్త శకానికి నాంది పలికిందని సీఎం వెల్లడించారు.

# 22ఎ భూములపై ఆందోళన వద్దు

(మొదటి పేజీ తరువాయి)

భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ లభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల పక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయూష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ జంగ్.. 23వ రోజుకు విద్యార్థి ఆందోళన

**రాంచి :ఆగస్టు 17:** జేపీఎస్‌సీ-జేఎస్‌ఎస్‌సీ విద్యార్థుల నిరసనలు ఆదివారంతో 23వ రోజుకు చేరుకున్నాయి. విద్యార్థులు తమ నిరసనల వ్యూహాన్ని మార్చుకుంటున్నట్టు ప్రకటించారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే సీఎం హేమంత్ సోరెన్ రాజీనామాను కోరుతామని హెచ్చరించారు. అంతే కాకుండా ఆగస్టు 20న సీఎం ఇంటికి మార్చ్ నిర్వహిస్తామని ప్రకటించారు. దీంతో నిరసనలు మరో మలుపు తిరిగాయి. ఆగస్టు 10న నిర్వహించిన అసెంబ్లీ మార్చ్‌లో విద్యార్థులపై పోలీసులు వాటర్ కానన్లు, టియర్ గ్యాస్ వినియోగించడంతో పాటు లాఠీ చార్జ్ చేయడంతో అప్పటి నుంచే నిరసనలు మరింత ఉధృతంగా మారాయి. ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తున్న వారిలో ఒకరైన పియూష్ సింగ్ మాట్లాడుతూ స్టూడెంట్లు నాలుగు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచినట్టు చెప్పారు.జేఎస్‌ఎస్‌సీ-సీజీఎల్ పరీక్షను రద్దు చేయడం, జేపీఎస్‌సీ 11వ, 13వ పరీక్షలను రద్దు చేయడంతో పాటు టీడీపీఎల్ సంస్థతో సంబంధం ఉన్న అన్ని పరీక్షలను రద్దు చేసి ప్రస్తుతం జరుగుతున్న విచారణలను సీబీఐకి అప్పగించాలని కోరుతున్నారని వెల్లడించారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఆగస్టు 20న అసలు సినిమా ఉంటుందన్నారు. సీఎం రాజీనామాను కోరుతామని హెచ్చరించారు. అయితే జేపీఎస్‌సీకి సంబంధించిన మూడు పరీక్షలను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సీజీఎల్ కు సంబంధించిన పరీక్షను రద్దు చేయడం కుదరదని.. అది కోర్టుల పరిధిలో ఉందని ఓ మంత్రి పేర్కొన్నారు. సీఎం ఇల్లు ముట్టడి ప్రకటన నేపథ్యంలో పోలీసులు ఆయన ఇంటి వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బాలానగర్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన
- పేదల సంక్షేమ పథకాలను నిలిపివేయొద్దు.. ప్రభుత్వ భూములను కాపాడాలి: ఆవుల రవీందర్ రెడ్డి




**బాలానగర్ ఆగస్టు 18 ( పీపుల్స్ న్యూస్)**
పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బాలానగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గొన్నారు. పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని ప్రజా ఆస్తులను కాపాడాలి అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాదయాత్రగా బయలుదేరి బాలానగర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేద కుటుంబాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను కొనసాగించాలని, పేదల ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. పేదల సంక్షేమ పథకాలను నిలిపివేయడం అన్యాయం. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలోని పేద కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను నిలిపివేయడం పేద ప్రజలకు అన్యాయం చేయడమేనని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారంగా మారకుండా గత ప్రభుత్వం అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం గతంలో అమలు చేసిన పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. పేదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వీర్యం చేయొద్దు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

**-- ప్రభుత్వ భూముల విక్రయాన్ని అడ్డుకుంటాం**
అదేవిధంగా ప్రభుత్వ భూములను విక్రయించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆవుల రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులు ప్రజలకే చెందుతాయని, వాటిని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. "పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలి.. ప్రభుత్వ భూములను కాపాడాలి.. ప్రజా ఆస్తులను పరిరక్షించాలి" అనే ప్రధాన డిమాండ్లతో నిర్వహించిన ఈ నిరసనలో బాలానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఖరిపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఫ్లెక్స్ బోర్డు తొలగిస్తుండగా విద్యుత్ షాక్.. యువకుడు మృతి

**-- బాలానగర్‌లో విషాద ఘటన.. ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి**

**బాలానగర్ ఆగస్టు 18 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. షాపు వద్ద పడిపోయిన ఫ్లెక్స్ బోర్డును తొలగించే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై 26 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంజు చౌదరి (26) సోమవారం ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో బాలానగర్‌లోని గురుకృప గ్లాస్, ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్ దుకాణం వద్ద ఉన్నాడు. అక్కడ పడిపోయిన ఫ్లెక్స్ బోర్డును తొలగించే ప్రయత్నం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అతని పెదనాన్న దయారాం చౌదరి సంజు చౌదరిను స్థానిక బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యుడు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా, మృతుడి తండ్రి, ఫిర్యాదుదారు చేనారాం చౌదరి, తన కుమారుడి మృతి ప్రమాదవశాత్తు జరిగిందని, ఈ ఘటనపై తమకు ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. యువకుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

# శ్రీ దర్శన హాస్పిటల్ ను ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ







**మరికల్ : 17 ఆగష్టు**
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని శ్రీ దర్శన హాస్పిటల్ ను సోమవారం సాయంత్రం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మరికల్ పట్టణంలో 24 గంటల సదుపాయం ఉన్న ఏకైక ఆసుపత్రి శ్రీ దర్శన హాస్పిటల్ అని కొనియాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ రాకేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ దర్శన హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాకేష్, వైద్యులు రాహుల్, జగన్ మోహన్ గౌడ్, వంశీకృష్ణ బీజేపీ నాయకులు రతంగ్ పాండురెడ్డి, డోకూరు తిరుపతిరెడ్డి, నర్సన్ గౌడ్, ఎం.వేణుగోపాల్, బి.భాస్కర్ రెడ్డి, సుంకు ఉమేష్ కుమార్, గొల్ల రాజేష్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, పోలేమోని రమేష్, చెన్నయ్య, వెంకటేష్, ఆసుపత్రి సిబ్బంది అజయ్, కృష్ణ, శ్రీకాంత్, జానకి, ఆకాంక్ష, శ్రీదేవి, శ్రీవాణి పాల్గొన్నారు.

# ప్రకృతిపై మనిషి దాడి.. భావితరాలకు నీటి గండం!

- ముమ్మాటికీ మనిషి చేస్తున్న స్వయంకృత అపరాధమే..
- ఇప్పటికైనా మారుదామా? లేక అంతమవుదామా?
- చెరువుల కబ్జాలు.. కొండల విధ్వంసం.. అడవుల నరికివేత.. సిమెంట్ కాంక్రీట్ జంగిల్స్‌తో పెరుగుతున్న వేడి......
- "ప్రకృతిని మనం కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుంది" సీనియర్ జర్నలిస్ట్ పొన్నాల గౌరీశంకర్



**బాలానగర్ ఆగస్టు 18 ( పీపుల్స్ న్యూస్)**
తెలుగు ఎండలు మండుతున్నాయి.. మరోవైపు అకాల వర్షాలు, వరదలు ప్రజలను ముంచెత్తుతున్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులను కేవలం ప్రకృతి వైపరీత్యాలుగా భావిస్తే మనం పొరబడినట్లే. ప్రకృతిని విచక్షణారహితంగా దోచుకోవడం, సహజ వనరులను నాశనం చేయడం, అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని ధ్వంసం చేయడం వంటి మానవ చర్యలే నేటి విపరీత పరిస్థితులకు ప్రధాన కారణమని మీపొన్నాల గౌరీశంకర్ పేర్కొన్నారు. మనిషి తన స్వార్థం కోసం ప్రకృతిపై చేస్తున్న దాడి చివరకు మనిషి మనుగడకే ముప్పుగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**,-- నీరు.. రేపటి తరానికి అత్యంత విలువైన సంపద!**
ఒకప్పుడు గ్రామాల్లో బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఉచితంగా నీటిని అందించే గొప్ప సంస్కృతి మనది. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తాగునీరు కూడా బాటిళ్లలో బందీ అయి, వ్యాపార వస్తువుగా మారింది. సహజ నీటి వనరులను కాపాడుకోకపోవడం, చెరువులు-కుంటలను ఆక్రమించడం, భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేయడం వల్ల సామాన్యుడు సైతం నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

**-- చెరువులు కబ్జాల కోరల్లో.. ప్లాట్ల కోసం ప్రకృతి విధ్వంసం!**
ఒకప్పుడు గ్రామాలకు ప్రాణాధారంగా ఉన్న చెరువులు, కుంటలు నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి బలవుతున్నాయని గౌరీశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాట్లు, వెంచర్ల పేరుతో చెరువులను ఆక్రమించడం వల్ల సహజ నీటి నిల్వలు కనుమరుగవుతున్నాయి. చెరువులు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. అదే సమయంలో భారీ వర్షాలు కురిసినప్పుడు నీరు వెళ్లేందుకు సహజ మార్గాలు లేకపోవడంతో గ్రామాలు, పట్టణాలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. చెరువు బతికితే గ్రామం బతుకుతుంది.. చెరువు చనిపోతే భవిష్యత్తు చీకటిమయం అవుతుంది అని ఆయన హెచ్చరించారు.

**-- కొండల విధ్వంసం.. అడవి బాట పట్టిన వన్యప్రాణులు!**
గ్రానైట్, క్వారీలు, ఇతర అభివృద్ధి పనుల పేరుతో కొండలను విచ్చలవిడిగా తొలగించడం పర్యావరణ సమతుల్యతను తీవ్రంగా దెబ్బతీస్తోందని పేర్కొన్నారు. అడవులను నరికివేయడంతో వన్యప్రాణులు తమ సహజ నివాసాలను కోల్పోయి జనావాసాల్లోకి వస్తున్నాయి. కొండలు, అడవులు, సహజ వనరుల వ్యవస్థ దెబ్బతినడం వల్ల వాతావరణ సమతుల్యతపై కూడా ప్రభావం పడుతోందని అన్నారు. ప్రకృతిలోని ప్రతి కొండ, ప్రతి చెట్టు, ప్రతి అడవి మనిషి మనుగడకు అవసరమైన సహజ రక్షణ కవచమేనని గుర్తించాలని సూచించారు.

**-- సిమెంట్ కాంక్రీట్ అడవులు.. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు!**
పచ్చని చెట్లు కనిపించాల్సిన చోట సిమెంట్, కాంక్రీట్ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని గౌరీశంకర్ అన్నారు. చెట్లను తొలగించి కాంక్రీట్ రోడ్లు, భవనాలు నిర్మించడం వల్ల భూమి వేడిని ఎక్కువగా గ్రహిస్తోందని, పట్టణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతున్నాయని తెలిపారు. చెట్లు కేవలం నీడనిచ్చేవి కావు.. అవే మనకు స్వచ్ఛమైన గాలి, చల్లని వాతావరణం, వర్షపాతం సమతుల్యతను అందించే ప్రకృతి వరాలు. అందుకే అభివృద్ధితో పాటు పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

**-- బావుల నుంచి బోర్ల దాకా.. భూగర్భ జలాలపై పెరుగుతున్న ఒత్తిడి!**
గతంలో గ్రామాల్లో విస్తారంగా కనిపించిన బావులు, నూతులు భూగర్భ జలాల సహజ పునరుద్ధరణకు ఎంతో ఉపయోగపడేవని ఆయన గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం బావుల స్థానంలో బోర్లు పెరిగిపోయాయి. భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేయడం వల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
అందువల్ల వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, చెరువులు-కుంటలను పునరుద్ధరించడం, భూగర్భ జలాలను సంరక్షించడం అత్యవసరమని సూచించారు.

**-- "ఇప్పటికైనా మనం మారాలి.. లేకపోతే భావితరాలు మనల్ని క్షమించవు"**
"ప్రకృతిని మనం కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుందని గౌరీశంకర్ అన్నారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలను రక్షించాలని, సహజ నీటి ప్రవాహ మార్గాలను కాపాడాలని, విచ్చలవిడిగా చెట్లను నరికివేయడాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సాధ్యమైనంత ఎక్కువగా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. సిమెంట్ రోడ్లు, కాంక్రీట్ భవనాలే అభివృద్ధికి చిహ్నాలు కావు.. పచ్చని చెట్లు, స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, ఆరోగ్యకరమైన వాతావరణమే నిజమైన అభివృద్ధికి కొలమానం అని పేర్కొన్నారు. "మన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేస్తే.. రాబోయే తరాలకు మనం ఆస్తులు ఇవ్వలేం.. ఆస్తుల స్థానంలో అనారోగ్యం, నీటి కొరత, వేడి, కాలుష్యం మాత్రమే మిగులుతాయి.
అందుకే ఇప్పుడే నిర్ణయించుకుందాం..

# నాగారం గ్రామ పరిధిలో మద్యం, డ్రగ్స్‌కు పూర్తి నిషేధం

**- సెప్టెంబర్ 1 నుంచి అమలు... ఉల్లంఘిస్తే రూ.50 వేల జరిమానా**



**మంథని)ఆగస్టు 17:** పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో మద్యం దుకాణాలు, డ్రగ్స్ అక్రమ విక్రయాలపై గ్రామ సభ కఠిన నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన గ్రామ సభ సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం సెప్టెంబర్ 1, 2026 నుంచి గ్రామ పరిధిలో ఎటువంటి మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అలాగే అనుమతి లేకుండా డ్రగ్స్ రవాణా, అమ్మకం, వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు పంచాయతీ ప్రకటించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించి మద్యం దుకాణాలు నిర్వహించినా, డ్రగ్స్ విక్రయించినా రూ.50,000 జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం, డ్రగ్స్ అక్రమ విక్రయాల గురించి సమాచారం ఇచ్చిన వారికి జరిమానా మొత్తంలో నుంచి రూ.5,000 ప్రోత్సాహక నగదు ఇస్తామని పంచాయతీ తెలిపింది. గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజారోగ్యం మరియు మంచి వాతావరణాన్ని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంథని పోలీస్ స్టేషన్లో, ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బి. రాజు, ఉప సర్పంచ్ ఎరుకల లలిత, వార్డు సభ్యులు బూడిద శ్రీకాంత్ దాసరి రవీందర్ జక్కుల భాగ్యలక్ష్మి బూడిద తిరుపతి తోకల శైలజ అనసూయ సత్యమ్మ ఎరుకల రాజశేఖర్ ఎరుకల జ్యోతి లు పేర్కొన్నారు. గ్రామస్తులందరూ ఈ నిబంధనలకు సహకరించాలని వారు కోరారు.

# పెద్ద కాపర్తిలో ఆలయ పున: నిర్మాణా భూమి పూజ కార్యక్రమం



**చిట్యాల,ఆగస్టు 17**
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ శ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సుమారు 600 – 700 సంవత్సరాలు గల అత్యంత పురాతనమైన శివాలయం, కాకతీయ రాణి రుద్రమదేవి సేనాధిపతి గోన గన్నారెడ్డి నిర్మించిన ఈ దేవాలయ గర్భాలయంలోని శివలింగం, ప్రాణవట్టం, నంది, వినాయకుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు పూర్వం ముష్కరుల దండయాత్రలో ధ్వస్వం చేయబడ్డాయి. ప్రస్తుతం అవి శిథిలా వ్యవస్థలో ఉన్నాయి. సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని వేద పండితులు మంత్రోచ్చాటనతో ధూప దీప నైవేద్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ , ఏలేశ్వరం అమరేష్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ పున:నిర్మాణ (భూమి పూజ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన పున: నిర్మాణ నమూనా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నారాయణ మధుసూ దన్ గుప్తా, ఉపాధ్యక్షులు చింతకింది తిరుమ లయ్య, ఏర్పుల మల్లీశ్వరి వెంకటేశం కార్య దర్శి నీలకంఠం నరేష్ కోశాధికారి నారా యణ రమేష్ గుప్తా, రవీందర్ గుప్తాకమిటీ సభ్యులు ఏర్పుల సత్తయ్య, ఏదుల్ల లక్ష్మమ్మ, గుజ్జర్ యాదగిరి, ఏర్పుల లక్ష్మమ్మ, ఆవుల జానయ్య, బండారి వెంకన్న,నల్లవెల్లి బుచ్చమ్మ, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలి



**నర్వ ఆగస్టు 17**

నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్ వెంకటరమణ సోమవారం మాట్లాడుతూ ఇంటి ముందు పరిసరాలలో చెత్తా చెదారం మురుగునీరు లేకుండా చూడాలని అన్నారు ఏవైనా టైర్లు చెత్తాచెదారం ఉండకుండా చూ సుకోవాలి ఇంటి ముందు హోల్లో నీళ్లు నిలువ చేసుకోకూడదు ప్రతిరోజు నీళ్లు మరగబెట్టుకొని తాగ డం చాలా మంచిదని అన్నారు సాయంత్రం వేళల్లో దోమలు ఇంటిలోకి వస్తాయి కనుక కిటి కీలు తలుపులు మూసుకొని ఉండాలని అన్నారు నిద్రపోయే ముందు దోమల తెర తప్పనిసరిగా వాడాలని తెలిపారు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు

# శ్రీ వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**నర్వ ఆగస్టు 17**

మండల పరిధిలోని లక్కర్ దొడ్డి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహోత్సవంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# ఎరువుల పొందాలంటే రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి : వ్యవసాయ అధికారి గిరిబాబు



**చిట్యాల, అరెస్టు 17** ఎరువులు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చిట్యాల మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు సూచించారు. ఈ నెల 20వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్స్ యాప్ అమల్లోకి రానున్న నేపథ్యంలో రైతులు ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. చిట్యాల మండలంలో మొత్తం 19,434 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు 13,834 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ఐడీ పొందినట్లు తెలిపారు. ఇంకా 5,600 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న ఫర్టిలైజర్ యూరియా యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త యాప్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులకు ఎరువులు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల చిట్యాల మండలంలోని రైతులందరూ, ముఖ్యంగా ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని వారు, వెంటనే సమీపంలోని మీసేవ కేంద్రాలు లేదా రైతు వేదికల్లోని ఏఈఓలను సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు విజ్ఞప్తి చేశారు.

# శివ కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆర్థిక చేయూత:



**రామన్నపేట ఆగస్టు 17**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యాల శివ మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి శివ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా రూ.16,300 ఆర్థిక సహాయాన్ని శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శివ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులను స్థానికులు అభినందించారు.

# బీఆర్ఎస్ నేతలవి మొసలి కన్నీళ్లు -- కళ్యాణ లక్ష్మిపై తప్పుడు ప్రచారాలు ఆపాలి

- కోర్టు స్టేకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ లోపభూయిష్ట ఉత్తర్వులే కారణం:
- కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి ముదిరాజ్

**బాలానగర్ ఆగస్టు 18 ( పీపుల్స్ న్యూస్)**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి ముదిరాజ్ విమర్శించారు. రాజకీయంగా ఉనికిని కాపాడుకునేందుకే బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కొనసాగింపుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని క్రాంతి ముదిరాజ్ స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సరైన చట్టబద్ధత లేకుండా, లోపభూయిష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం వల్లే ఈ పథకానికి సంబంధించి న్యాయస్థానంలో సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. దాని ఫలితంగానే ప్రస్తుతం కోర్టు



తాత్కాలిక స్టే విధించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని రద్దు చేయలేదని, కేవలం హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక స్టే కారణంగానే ప్రస్తుతం నిధుల పంపిణీకి ఆటంకం ఏర్పడిందని వివరించారు.

**-- పథకం కొనసాగింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా పథకానికి సంబంధించిన నిధులను విడుదల చేస్తూనే ఉందని క్రాంతి ముదిరాజ్ తెలిపారు. కోర్టు స్టేపై డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించి అప్పీల్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా పథకాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

**-- బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకోవాలి....**

పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో పథకాలను సక్రమంగా నిర్వహించని బీఆర్ఎస్ నాయకులకు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని క్రాంతి ముదిరాజ్ అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా రాజకీయ డ్రామాలు పక్కన పెట్టి వాస్తవాలను తెలుసుకోవాలని, పేద ప్రజలను తప్పుదోవ పట్టించే తప్పుడు ప్రచారాలను ఆపాలని ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ తరఫున క్రాంతి ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# మండల స్థాయి ప్రజావాణికి విశేష స్పందన

- జిల్లాలోని 10 మండలాల్లో ప్రజావాణి నిర్వహణ
- ప్రజల నుంచి 180 దరఖాస్తుల స్వీకరణ
- ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు
- అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17( పీపుల్స్ న్యూస్)**

జిల్లాలోని అన్ని మండలాల్లో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, మండల స్థాయిలోనే వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలనే ఉద్దేశంతో జిల్లాలోని 10 మండలాల్లో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో వివిధ శాఖలకు చెందిన 219



మంది అధికారులు పాల్గొనగా, ప్రజల నుంచి మొత్తం 180 దరఖాస్తులు అందినట్లు అదనపు కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా ఏటూరునాగారం మండలంలో 24, గోవిందరావుపేటలో 14, కన్నాయిగూడెంలో 3, మల్లంపల్లిలో 32, మంగపేటలో 42, ములుగులో 14, ఎస్.ఎస్. తాడ్వాయిలో 10, వెంకటాపూర్‌లో 25, వెంకటాపురంలో 12, వాజేడులో 4 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఏటూరునాగారం మండలంలో ఎంపీపీ సమావేశ మందిరం, గోవిందరావుపేటలో రైతు వేదిక, కన్నాయిగూడెంలో రైతు వేదిక, మల్లంపల్లిలో ఎంపీపీ కార్యాలయం, మంగపేటలో ఎంపీపీ కార్యాలయం, ములుగులో ఎంపీపీ కార్యాలయం, ఎస్.ఎస్. తాడ్వాయిలో ఎంపీపీ సమావేశ మందిరం, వెంకటాపూర్‌లో ఎంపీడీఓ కార్యాలయం, వెంకటాపురంలో ఎంపీపీ కార్యాలయం, వాజేడులో ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలను మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించా లని సూచించినట్లు తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రజావాణికి వచ్చే అర్జిదారులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, వారి దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను తెలియజేయాలని, అవసరమైన సందర్భాల్లో దరఖాస్తుదారులతో ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య పరిష్కార స్థితిని వివరించాలని అధికారులకు సూచించినట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, నిర్ణీత సమయంలో పరిష్కరించడమే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనా కు వ్యతిరేక విధానాలపై కన్నాయి గూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ధర్న

- ర్యాలీని నిర్వహించడం జరిగింది నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో విజయవంతమైన నిరసన కార్యక్రమం





**(కన్నాయిగూడెం )ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17 (పీపుల్స్ న్యూస్)**

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, రైతు భీమా బకాయిలు వెంటనే విడుదల చేయాలి బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి.రామారావు (కేటీఆర్) ఆదేశాల మేరకుములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు బడే నాగ జ్యోతి ములుగునియోజకవర్గంఇంచార్జి పిలుపు మేరకు

మండల పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కన్నాయి గూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కల్యాణ లక్ష్మి --షాదీ ముబారక్' పథకాలను నిలిపివేయడాన్ని అన్నదాతలకు అండగా నిలిచే 'రైతు భీమా' రైతు బంధు. దళిత బంధు. పరిహారాన్ని అందజేయకపోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరి ఎం ఆర్ వో కార్యాలయం తుపాకులగూడెం మెయిన్ రోడ్డు పైన నిరసిస్తూ బైఠాయించడం జరిగింది నాయకులు, కార్యకర్తలు రోడ్డుపైనే బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వా వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టటం జరిగింది ధర్నా కార్యక్రమం పూర్తయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్ని కృష్ణపూజారి కిషోర్ చిలుముల రాంబాబు , మట్టం కటేష్ ఇతర ముఖ్య నాయకులు మాట్లాడారూ తరువత తాసిల్దార్ కి ఎంపీడీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదల పథకాలపై కక్ష సాధింపు: కాంగ్రెస్ప్రభుత్వం చేస్తుందికేసీఆర్ హయాంలో పేద ఇంటి ఆడపడుచు పెళ్లికి కొండంత అండగా నిలిచిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే పక్కన పడేసిందని, నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వకపోవడం దారుణమన్నారు.రైతు భీమాను గాలికి వదిలేశారు: రైతుల కుటుంబాలకు భరోసానిచ్చే 'రైతు భీమా' పథకాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తూ, మరణించిన రైతుల కుటుంబాలకు పరిహారం అందకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారునిలిచిపోయిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, రైతు భీమా పరిహారాన్ని తక్షణమే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో కన్నాయిగూడెం గడ్డ నుంచి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో కావేరి చిన్ని కృష్ణ ఉద్యమ నాయకులు పూజారి కిషోర్ మండల సీనియర్ నాయకులు మటం వెంకటేష్ టౌన్ మాజీ అధ్యక్షులు సునర్ కానీ వెంకటయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు

శిలుముల రాంబాబు మండల ఉపాధ్యక్షులు



గడ్డం నరేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు సింగారం దేవర సుధాకర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ కావేరి సంతోష్ దుర్గం రాజేష్ మండల సీనియర్ నాయకులు జనగాం లక్షపతి కావేరి నర్సింగారావు మల్లెల లక్ష్మియ్యా మల్లెల బాలయ్య కొండ గొర్ల వెంకటయ్య సర్పంచ్ కాంటెస్ట్

జనగాం సత్యం బండి రాంబాబు మండల సీనియర్ నాయకులు తో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

- గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలి
- ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి
- అత్యవసర సమస్యలపై తక్షణమే స్పందించాలి
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలి
- ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులను 31లోగా స్వీకరించాలి
- మారుమూల గ్రామాలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి
- అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క













**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17 (పీపుల్స్ న్యూస్)**
ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలని, మండల ప్రజావాణి కి వచ్చిన ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన సమాధానం తెలియజేయాలని,ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని,అత్యవసర సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని,ప్రజలను సమస్యలను పరిష్కరించడంలో అధికారులు కాలయాపన చేయకూడదని,ఒంటరి మహిళలు, వితంతువుల,వికలాంగుల పింఛన్ దరఖాస్తులను 31లోగా స్వీకరించాలని,స్థానిక అధికారులు మారుమూల గ్రామాలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని,ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాలు, హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే గ్రీవెన్స్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.

సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజల నుంచి దరఖాస్తులను క్రమపద్ధతిలో స్వీకరించాలని, స్థానికంగా పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను సంబంధిత జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి వాటిపై సమాధానం తెప్పించి దరఖాస్తుదారులకు తెలియజేయాలని అన్నారు.

గ్రీవెన్స్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుదారుడి సెల్‌ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలన్నారు. సమస్య పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో ముందుగానే తెలియజేయడంతో పాటు, నిర్ణీత సమయంలో దరఖాస్తు పరిష్కారమైందా లేదా, పరిష్కారం కాకపోతే కారణం ఏమిటనే విషయాన్ని సంబంధిత వ్యక్తికి స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.అత్యవసర సమస్యల విషయంలో అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు అవసరమైన సమయాన్ని అంచనా వేసి, కనీసం వారం రోజుల్లో దరఖాస్తుదారులకు పురోగతిపై సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్య కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.మండలాల వారీగా గ్రీవెన్స్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడం ద్వారా జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల సంఖ్య తగ్గడంతో పాటు స్థానికంగానే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అధికారులు విధులను బాధ్యతగా, చిత్తశుద్ధితో నిర్వహించి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కార దిశగా పరిశీలించాలని సూచించారు.ఒంటరి మహిళలు, వితంతువులకు, సంబంధించిన పింఛన్ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోగా అన్ని గ్రామాల నుంచి పూర్తిస్థాయిలో స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హుల పింఛన్లకు ప్రభుత్వం దశలవారీగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేదనే పరిస్థితి తలెత్తకుండా ఎంపీడీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అధికా రులు కార్యాలయాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామా లు, అంతర్గత వాడలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. పస్రా, గోవిందరావుపేట, చల్వాయి తదితర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, ఎస్టీ తండాలు, గూడేల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత, సీసీ రహదారుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో వరుణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు


## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### - ఎంపీడీవో శ్రీనివాసులు




**నర్వ ఆగస్టు 17**
ప్రజా పాలన గ్రామస్థాయిలోని ప్రజలకు అందాలన్నా లక్ష్యంతో ప్రభుత్వము సోమవారం నుంచి చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాసులు నేతృత్వంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు పంచాయతీ రాజ్ పశు సం వర్ధక శాఖ విద్య వైద్య రెవిన్యూ ఈజీఎస్ ఐకెపి వ్యవసాయ ఫారెస్ట్ విద్యుత్తు ఇరిగేషన్ మహిళా శిశువు సంక్షేమం అధికారులు మరికొందరు క్రింది స్థాయి అధికారులు హాజరుకాగా ఫిర్యాదుదారుల దరఖాస్తు కోసం వేచి చూశారు మండల పరిధిలోని ఒకే ఒక దరఖాస్తు రావడంతో మందకోడిగా హాజరైన పి రాదు దారులు అట్టి ఫిర్యాదును పరిశీలించి వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఎంపీడీవో శ్రీనివాసులు ఆదేశించారు

## ప్లాస్టిక్ తయారీ కంపెనీని మూసేయాలి.





**బొమ్మలరామరం.**బొమ్మలరాముల మండలం యావపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్లాస్టిక్ తయారీ కంపెనీని మూసివేయా లని యావపూర్ గ్రామస్తులు ఆరోపించారు. యావపూర్ గ్రామంలో పంటపొలాలతోపాటు భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని అంతేకాకుండా కంపెనీ నుండి వెలువడే పొగతో తీవ్రమైన వాసన వల్ల వాయు కాలుష్యం ఏర్పడి గ్రామ ప్రజలకు ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయని వారు ఆరోపించారు. తక్షణమే సంబంధిత అధికారులు కంపెనీపై చర్యలు తీసుకొని కంపెనీలు మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17 (పీపుల్స్ న్యూస్)**
నిర్వహించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండలంలోని పాలంపేట గ్రామంలో ఇటీవల నూతనంగా నేర్పించిన రేణుక ఎల్లమ్మ గుడిని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు మేకపోతుల రమణ, కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పాలంపేట గౌడ సంఘం అధ్యక్షులు ఆలయ కమిటీ చైర్మన్ గారికి స్వాగతం పలికారు. రేణుక ఎల్లమ్మ వారికి కంఠమహేశ్వరుల స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రమణ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐకమత్యంగా ఉండి ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందించదగ్గ విషయమని ఇలాగే ప్రతి విషయంలోనే ఐక్యమతంగా ఉండి గౌడ కులస్తుల అభివృద్ధికి గ్రామస్తులందరూ ఐక్యంగా పోరాడాలని పాలంపేట గౌడ సంఘానికి ఆలయ కమిటీకి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. అనంతరం పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతగాంచిన రామప్ప దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలుగురి గోవిందు బొలగాని జయరాములు గౌని వెంకన్న వెంకన్న వెంకట నరసయ్య గౌని సాంబయ్య రాజీరు కృష్ణయ్య ములుగు జిల్లా సభ్యులు మూల రత్నాకర్ గౌడ్, పాలంపేట గౌడ సంఘ అధ్యక్షులు కారుపోతుల సత్యం, ఉల్లాల బిక్షపతి, ఉపాధ్యక్షులు జనగం రవి, ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర యాదగిరి, కమిటీ సభ్యులు తడక బాబురావు, మార్క రాజు, బుర్ర మహేష్, బొమ్మ రవి, బొమ్మ సాంబయ్య, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు దండేపల్లి సారంగం గౌడ్, దండేపల్లి రమేష్ గౌడ్, గండేపల్లి నాగరాజు గౌడ్, తండ చిరంజీవి దండేపెల్లి రాహుల్, కట్టగానీ రవి, బండి మొగిలి




## జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి


**రాజాపేట ఆగస్టు 17:**
రాజాపేట మండల పరిధిలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం ప్రజావాణి సందర్భంగా తాసిల్దార్ రవి కిరణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గత మూడు దశాబ్దాలకు పైగా వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి



ఇళ్ల స్థలాలను కేటాయించలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు పత్రిక నుండి గుర్తింపు కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో (టీజేయు) తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి.యూసుఫ్ మండల జర్నలిస్టులు బిర్రు బాలకిషన్, పెంట సత్తనారాయణ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.?

# రామప్పలో ప్రత్యేక పూజలు







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17( పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం, నాగుల చవితిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు నుంచి సుప్రభాతం గణపతి పూజలతో ప్రారంభించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలిరాగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు వారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ అధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు సౌకర్యాలు కల్పించారు. నాగుల చవితి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో గల పుట్ట వద్ద మహిళా భక్తులు పాలు, పసుపు కుంకుమ, పూలు సమర్పించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు

## మృతుని కుటుంబానికి తోటి డ్రైవర్ల సాయం.




**రాజాపేట, ఆగస్టు 17 :** రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రావుల బాలకిషన్ సంతాప కార్యక్రమంలో సోమవారం తోటి ఆటో డ్రైవర్లు పాల్గొని 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమం కడారు బాలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కడారి బాలయ్య జెన్న శ్రీను, బుర్రి మల్లయ్య, భూపతి శ్రీనివాస్, మోటె సిద్ధులు, భూపతి బాబు, గడ్డం సిద్ధులు లు ఉన్నారు. తోటి ఆటో స్నేహితుడు మృతి బాధాకరమని తెలిపారు. రావుల బాలకిషన్ చిత్రపటం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# అధికారుల.. అక్రమ సంపాదన..?

- ముడుపులు అందితే గ్రీన్ సిగ్నల్.. అందకపోతే రెడ్ సిగ్నల్?
- 329లో 283 గజాల కబ్జాపై అధికారుల మౌనం ఎందుకు?



రెవెన్యూ అధికారులకు ముడుపులు అందకపోతే ఇలా.?



రెవెన్యూ అధికారులకు ముడుపులు అందితే ఇలా.?

**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్)**

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే అక్రమ నిర్మాణాలు, భూకబ్జాల విషయంలో మౌనం వహిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో గాజులరామారం సర్వే నంబర్ 329 వ్యవహారంలో బట్టబయలు అవుతుంది. కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు మాయం అవుతున్న అధికారులు మాత్రం అక్రమ సంపాదనకే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఇదంతా మహదేవపురం ప్రాంతంలోని సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూమికి సంబంధించిన వివాదం ఇప్పటికే పలు సందర్భాల్లో అధికారిక రికార్డులు, న్యాయస్థానాల దృష్టికి వెళ్లింది. అయినప్పటికీ అదే ప్రాంతంలో భూముల వినియోగం, నిర్మాణాలపై వివాదాలు కొనసాగుతుండటం అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు రేకెత్తిస్తోంది.

**రికార్డుల్లో ప్రభుత్వ భూమి.. అయినా ప్లాట్లుగా మార్పు?**

గాజులరామారం గ్రామంలోని సర్వే నంబర్ 329లోని 329/4 నుంచి 329/10 వరకు భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణిస్తున్నట్లు గతంలో సేత్వార్ వంటి ప్రధాన రికార్డ్స్ చెబుతున్నాయి. వాటినీ స్టడీ చేసిన తర్వాత నే రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతంలో జరిగిన మాజీ కార్పొరేటర్ నిర్మాణం చేస్తున్న 283 గజాల స్థలానికి నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. కానీ ఇంతవరకు దానిపై సదరు నిర్మాణదారుడైన మాజీ కార్పొరేటర్ రెవెన్యూ అధికారులకు ఇలాంటి వివరణ ఇవ్వకపోవడంపై పలుకుమర్శలు వినిపిస్తున్నాయి. నోటీసులు ఇచ్చిన తర్వాత ఆ ప్రజా ప్రతినిధి , రెవెన్యూ అధికారులకు ముడుపులు ఇవ్వడంతోనే అధికారులు మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే ప్రాంతంలో ఇటీవల ఓ అక్రమ గదిని కుల్చిన అధికారులకు , దీని పక్కనే ఉన్న నాలుగు అంతస్తు అక్రమ భవనంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రజల ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ భూముల విషయంలో నిబంధనలు అందరికీ ఒకేలా అమలు కావాలి. అయితే కొందరికి ఒక రకమైన నిబంధనలు, మరికొందరికి మరో రకమైన వ్యవహారం జరుగుతోందన్న ఆరోపణలు వస్తే అధికారులు స్పష్టత ఇవ్వాల్సిందే. ముడుపులు అందితే గ్రీన్ సిగ్నల్.. అందకపోతే రెడ్ సిగ్నల్ అన్న ఆరోపణలు నిజమా? కాదా? అన్నది ఉన్నతాధికారులు తేల్చాల్సిన అవసరం ఉంది.

**ముఖ్యమంత్రి మాటలను అనుకూలంగా మార్చుకొనే ప్రయత్నం..**

ఇటీవల ఓ బహిరంగ సభలో పేద ప్రజల గురించి మాట్లాడుతూ.. కష్టపడి రూపాయి,రూపాయి కూడబెట్టుకొని కొనుక్కున్న భూములకు ఆయన బరోసా ఇచ్చారు. ప్రభుత్వ. భూములు కబ్జా చేసిన వారికి కాదని మహదేవపురం 329 సర్వేనెంబర్ ప్రజలు గుర్తుపెట్టుకోవాలి. అయితే ముఖ్యమంత్రి మాటలను వాళ్ల తన పొలం గా మలుచుకుని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. అసలు అధికారులు కూడా ముడుపులు తీసుకున్నారు కాబట్టి వారికి అనుకూలంగా చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతే వాటిని గుర్తించి రక్షించాల్సింది రెవెన్యూ యంత్రాంగం. అక్రమ నిర్మాణాలుంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సింది సంబంధిత పట్టణ ప్రణాళిక, జిహెచ్ఎంసి అధికారులు, అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యత పక్కకు నెడుతూ కాలయాపన చేస్తే ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళు తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి.**

సర్వే నంబర్ 329లో మొత్తం భూమి అక్రమలపై ఉన్నతాధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. భావితరాల ప్రజలకు ప్రభుత్వ సంపదను కాపాడు అందించవలసిన బాధ్యత ఉన్నందున ఈ ప్రాంతంలో మొత్తం సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలాలను లెక్క తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎవరికి తగ్గట్టు వారు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని కట్టడాలు నిర్మిస్తే... ప్రజా ప్రయోజనార్థం ప్రభుత్వానికి అవసరమైనప్పుడు ల్యాండ్ ఎక్కడ నుండి తెస్తారని ప్రజల ప్రశ్నిస్తున్నారు. గతంలో జరిగిన లావాదేవీలు, నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, ప్రస్తుతం ఉన్న ఆక్రమణలపై సమగ్ర స్థల పరిశీలన చేసి నివేదిక బహిర్గతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రత్యేకంగా 283 గజాల భూమి వ్యవహారంపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఎవరి అనుమతులతో అక్కడ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి? ప్రభుత్వ భూమి అయితే ఇప్పటివరకు ఎందుకు అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేయలేదు...? ఎందుకు ఆ ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోలేదు? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.



# ఎన్నికల హామీల మేరకు తులం బంగారం ఇవ్వాలి

- కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ పథకాలను అమలు చేయాలి..
- హామీలు అమలు చేయకుండా మాటలతో తప్పించుకోలేరు..
- రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు...
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి

















**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17( పీపుల్స్ న్యూస్)**

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బిఆర్ఎస్ మహిళా విభాగంలో చేపట్టిన భారీ ధర్నా,రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పదేళ్లపాటు అమలు చేసిందన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం కోర్టుల్లో సరైన వాదనలు వినిపించకపోవడంతో పథకంపై ఆంక్షలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.పథకాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయం,రైతు బీమా వంటి హామీలను కూడా అమలు చేయాలన్నారు. రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడం తో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే సమయం కేటాయించకుండా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులకు సాగునీరు, ఎరువులు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాటలతో, ఎదురుదాడులతో ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోలేదని గండ్ర హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవాలకు దగ్గరగా పాలన సాగిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

**- బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్**
**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా**



**శేరిలింగంపల్లి : ప్రతినిధి శ్రవణ్ కుమార్ ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్)**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి షరతులు, ఆటంకాలు లేకుండా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నడిగడ్డ తండా, అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కొంచె శివరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఊరట కల్పిస్తున్నాయని అన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. పథకాల అమలులో ఎలాంటి కొత్త షరతులు, ఆంక్షలు విధించకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పథకాలపై ఆధారపడుతున్న పేద కుటుంబాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఎస్ ఎన్ కిరణ్, కలినిది రోజా శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, కొంచె ప్రేమ్ ,కుమార్ జహంగీర్,షేక్ హఫీజ్, వంశీ, రవి,యాదయ్య సురేష్, మోహన్ తదితర కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాల పరిరక్షణ కోసం తమ మద్దతు తెలిపారు.

# సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ భద్రతా చర్యలు









**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్)**

సైబరాబాద్ కమ్యూనిటీకి మెరుగైన, సురక్షితమైన ట్రాఫిక్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్ సోమవారం ఖాజాగూడ , మల్కంచెరువు ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ట్రాఫిక్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన ప్రతిపాదిత నూతన యూ–టర్న్ ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. ఖాజాగూడ డిపిఎస్ వద్ద ప్రస్తుతం ఉన్న పాత యూ–టర్న్‌ను పూర్తిగా మూసివేసి, దానికంటే సుమారు 70 మీటర్ల ముందుగా కొత్త యూ–టర్న్‌ను ఏర్పాటు చేయాలని ఎడిసీపీ ట్రాఫిక్ (శేరిలింగంపల్లి), ఎసీపీ మాదాపూర్ ట్రాఫిక్, ఎస్హెచ్ఓరాయదుర్గం ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులు రాంగ్ రూట్‌లో (తప్పు మార్గంలో) ప్రయాణించడాన్ని పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు.

మల్కంచెరువు హైటెన్షన్ రోడ్డు పరిశీలన: అనంతరం మల్కంచెరువు వెనుక వైపు ఉన్న హైటెన్షన్ రోడ్డును సందర్శించి ట్రాఫిక్ రద్దీని సమీక్షించారు. తక్కువ దూరంలోనే రెండు యూ–టర్న్‌లు ఉండటం వల్ల వాహనాల రాకపోకల్లో గందరగోళం ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తించారు. ఈ నేపథ్యం లో, అతి తక్కువ దూరంలో ఉన్న ఆ రెండు యూ–టర్న్‌లను మూసివేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడానికి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీక రించడానికి మరియు వాహనాల సజావు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని ముం దస్తు చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో స్థానిక ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

# క్రిప్టోకరెన్సీ పేరుతో మోసాలు, వసూళ్లకు పాల్పడుతున్న నలుగురు ముఠా అరెస్ట్




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్ )**

సామాజిక మాధ్యమాల ద్వారా క్రిప్టోకరెన్సీ వ్యాపారం పేరుతో అమాయకులను నమ్మించి, పిలిపించి డబ్బులు గుంజేస్తున్న ఒక ముఠాను బండ్లగూడ పోలీసులు శరవేగంగా స్పందించి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధానంగా నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు.వివరాలప్రకారం...హైదరాబాద్‌లోని బేగం బజార్‌కు చెందిన జె.ఆర్. చౌదరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో ఈ దందా వెలుగులోకి వచ్చింది. క్రిప్టోకరెన్సీ లావాదేవీలు నిర్వహిస్తామని నమ్మించిన నిందితులు, ఆగస్టు 15, 2026న ఆయనను బండ్లగూడ పరిధిలోని ఇస్మాయిల్ నగర్‌కు పిలిపించారు. అక్కడ ఆయనను బెదిరించి, బలవంతంగా రూ. 7,00,000 నగదును గుంజుకుని మోసానికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే దర్యాప్తును వేగవంతం చేశారు. విచారణలో ఈ ముఠా గతంలోనూ ఇటువంటి నేరాలకు పాల్పడినట్లు వెల్లడైంది. బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 304/2026 కేసుతో పాటు చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నంబర్లు 86/2026, 261/2026, మరియు 310/2026 కేసుల్లో కూడా వీరికి సంబంధం ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి జుడీషియల్ కస్టడీకి తరలిస్తున్నారు. ప్రజలకు పోలీస్ శాఖ విజ్ఞప్తి:సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పరిచయమయ్యే కొత్త వ్యక్తులతో క్రిప్టోకరెన్సీ, పెట్టుబడులు లేదా ఆర్థిక లావాదేవీలు జరిపేటప్పుడు తీవ్ర జాగ్రత్త వహించాలని పోలీసులు ప్రజలను కోరారు. ఎటువంటి డబ్బులు చెల్లించే ముందైనా సదరు వ్యక్తులు, వారి వివరాల యొక్క వాస్తవికతను సరిచూసుకోవాలని సూచించారు.ఈ కేసు దర్యాప్తును చాంద్రాయణగుట్ట ఏసీపీ ఎ. సుధాకర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే కేసును చేధించి నిందితులను పట్టుకున్న బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ ఆర్. దేవేందర్, సబ్–ఇన్‌స్పెక్టర్ ఎస్. నాగరాజ్ రెడ్డి వారి క్రైమ్ బృందాన్ని ఏసీపీ అభినందించారు.

# పెళ్లికానివాళ్లు, వితంతువులూ 'వరలక్ష్మీ వ్రతం' చేయొచ్చా? - 'కలశం' తప్పనిసరిగా పెట్టాలా?



పెళ్లికానివాళ్లు, వితంతువులూ 'వరలక్ష్మీ వ్రతం' చేయొచ్చా? – 'కలశం' తప్పనిసరిగా పెట్టాలా? శ్రావణమాసం అంటేనే పూజలు, వ్రతాలకు పెట్టింది పేరు. అందుకే, మహిళలంతా ఈ మాసంలో అటు ఇంట్లోనూ, ఇటు దేవాలయాల్లోనూ నిత్య పూజలు నిర్వహిస్తుంటారు. కుటుంబం అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఈ నెలలో ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అందులో భాగంగానే అత్యంత భక్తి శ్రద్ధలతో 'వరలక్ష్మీ వ్రతం' ఆచరిస్తుంటారు. ఈ రోజున లక్ష్మీదేవిని వీలైనంత అందంగా అలంకరించి, ప్రత్యేకమైన నైవేద్యాలు సమర్పించి మనసారా వేడుకుంటారు. ఈ క్రమంలోనే వరలక్ష్మీ వ్రతం విషయంలో చాలా మందికి రకరకాల సందేహాలు వస్తుంటాయి. వరలక్ష్మీ వ్రతాన్ని అందరూ జరుపుకోవచ్చా? పెళ్లికానివాళ్లూ, భర్త చనిపోయినవారూ కూడా చేయొచ్చా? ఈ వ్రతాన్ని ఎలా ఆచరించాలి? కలశం తప్పనిసరిగా పెట్టాలా? ఒకవేళ శ్రావణంలో ఈ వ్రతం చేయలేకపోతే ఎలా? అనే ప్రశ్నలు తలెత్తుతుంటాయి. వాటన్నింటికి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ఆచార్య కాకునూరి సూర్యనారాయణమూర్తి ఇలా సమాధానమిస్తున్నారు.వరలక్ష్మీ వ్రతం పెళ్లికానివాళ్లూ, భర్త చనిపోయినవారూ చేయొచ్చా?వరలక్ష్మీ వ్రతాన్ని 'ఎవరైనా' నిస్సందేహంగా చేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మిక ప్రవచనకర్త కాకునూరి సూర్యనారాయణమూర్తి. అయితే, పురోహితుడి సమక్షంలో ఆచరించి ఫలితాన్ని పొందాల్సి ఉంటుందంటున్నారు. మమ్మల్ని నిమిత్తమాత్రులుగా ఉంచి, వ్రతాన్ని పూర్తిచేసి ఫలితాన్ని అందించవలసిందిగా కోరుతూ తమలపాకులు, వక్క ఉన్న తాంబూలాన్ని పురోహితుడికి అందిస్తూ "మయానిమిత్తేన త్వయా కృతేన" అని శ్లోకం చెప్పాల్సి ఉంటుందంటున్నారు. దీన్ని వరణి అని పిలుస్తారు. అప్పుడు పంతులు వ్రతాన్ని కంప్లీట్ చేసి "త్వయానిమిత్తేన మయాకృతేన అనేన పూజనేన త్వం పుణ్యవాన్‌భవ" అంటూ తిరిగి మన చేతికి ఆ తాంబూలాన్ని అందిస్తాడని చెబుతున్నారు. అంటే, పూజ పంతులు చేసినా ఫలితం మనకే లభిస్తుందని తెలియజేయడం అన్నమాట.మా పూర్వీకులు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించలేదు. నేను కొత్తగా కుటుంబంలో ఇప్పటివరకు వరలక్ష్మీవ్రతం నిర్వహించే సంప్రదాయం లేకపోయినా ఆసక్తి ఉంటే గనుక నిరభ్యంతరంగా చేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త సూర్యనారాయణమూర్తి. అయితే, అంతకన్నా ముందు మీకు తెలిసినవారెవరైనా ఈ వ్రతాన్ని చేస్తుంటే వాళ్లింటికి వెళ్లి, వ్రతాన్ని చూసి విధానాన్ని తెలుసుకోవాలని చెబుతున్నారు. అమ్మవారికి భక్తిగా నమస్కరించుకుని, ఆ ఇంటి దంపతుల సూచనలతో వచ్చే ఏడాది లేదా శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వ్రతాన్ని ప్రారంభించొచ్చంటున్నారు. అయితే, ఈ వ్రతాన్ని ఆచరించడం ఒకసారి మొదలుపెట్టాక మళ్లీ మధ్యలో ఆపకుండా సుదీర్ఘకాలం కొనసాగించేందుకు ఇంటి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో ముందే గునించుకోవాలని సూచిస్తున్నారు.

అసలు వరలక్ష్మీ వ్రతాన్ని ఎలా చేయాలి?

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే వారిలో కొందరికి కొబ్బరికాయను కలశంగా ఏర్పాటు చేసుకుని, ఆ కాయకే కళ్లుముక్కు పెట్టి ఆ రూపాన్ని పూజించే అలవాటు ఉంటుంది. మరికొంతమంది తమ శక్తికొద్దీ బంగారం, వెండి, రాగి, ఇత్తడి లోహాల్లో ఏదో ఒక దాంతో తయారుచేసిన దేవి రూపాన్ని కొబ్బరికాయకు కట్టి, అలంకరించి, పూజిస్తుంటారు. అలాగే అమ్మవారి ఫొటోనూ లేదా యంత్రరూపంలోనూ ఆరాధించేవారు ఉన్నారు.అయితే కథలో మాత్రం కలశానికి మాత్రమే పూజచేయాలని ఉందని చెబుతున్నారు ఆధ్యాత్మికవేత్త కాకునూరి సూర్యనారాయణమూర్తి. ఇందుకోసం ముందుగా ఇంట్లో అనుకూలంగా ఉన్న ప్లేస్?లో ఆవుపేడతో అలికి, మంటపం ఏర్పాటుచేసుకోవాలి. తర్వాత అందులో ఆసనం ఉంచి, కొత్తబియ్యం పోసి, మర్రిచిగుళ్లు మొదలైన అయిదు పల్లవాలు ఉంచాలి. అనంతరం నీటిని నింపిన కలశంలో మామిడాకులు, మధ్యన కొబ్బరికాయను పెట్టి, అందులో వరలక్ష్మీదేవిని ఆవాహన చేసి పూజించాలంటున్నారు. ఇంతకు మించి ఏది చేసినా మన స్థోమత, సంతోషం, సంతృప్తికోసం చేయడమే అంటున్నారు. అది తప్పూ కాదు, తప్పనిసరీ కాదని చెబుతున్నారు.ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు? ఆగస్టు 21 లేదా 28నా? పండితులు ఏం చెబుతున్నారు

'కలశం' తప్పనిసరిగా పెట్టాల్సిందేనా?

వరలక్ష్మీ వ్రతంలో కలశం తప్పనిసరి అంటున్నారు సూర్యనారాయణమూర్తి. ఇంట్లో ఈశాన్యభాగంలో కలశాన్ని ఉంచి, దానికి ఎదురుగా బంగారం, వెండి, రాగి, ఇత్తడి, కంచు ఇలా ఏదో ఒక లోహంతో దేవి ప్రతిమనూ ఏర్పాటు చేసి కలశంతో పాటుగా పూజించాలని "వ్రత చూడామణి" గ్రంథం పేర్కొంటుందని చెబుతున్నారు.

పూజకు నిల్చున్న లక్ష్మీదేవి పటం పనికిరాదా?

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!



ఇలాంటి లక్షణాలు మీ భాగస్వామిలో కనిపిస్తే – బంధం ప్రమాదకరంగా మారినట్లేనట!

ప్రేమికులు, దంపతుల మధ్యలో అప్పుడప్పుడూ గొడవలు, భేదాభిప్రాయాలు సర్వసాధారణం. అయితే, ఇవి తరచూ జరుగుతున్నా, మీ భాగస్వామి కావాలనే మిమ్మల్ని టార్గెట్? చేసి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నా.. ఆ బంధం ప్రమాదకరంగా మారుతోందన్న విషయాన్ని గుర్తించాలంటున్నారు రిలేషన్?షిప్ నిపుణులు. భాగస్వామిలో కనిపించే కొన్ని లక్షణాలు, వారి ప్రవర్తన ఆధారంగా ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టవచ్చని సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!ఇలా ప్రవర్తిస్తున్నారా : భాగస్వామి మనకు తెలియకుండానే తప్పుదోవ పట్టిస్తుంటారని, నమ్మకం కోల్పోయెలా చేయడంతో పాటు బలహీనులుగా మార్చుతారని నిపుణులు చెబుతున్నారు. అన్ని రకాలుగా మనల్ని తమ అధీనంలోకి తెచ్చుకునే దాకా నిద్రపోరని చెబుతున్నారు. దీన్నే 'గ్యాస్?లైటింగ్'?గా పిలుస్తారంటున్నారు.అబద్ధాలు చెప్తున్నారా?: ప్రతి విషయంలోనూ అబద్ధాలు ఆడడం వేధించే భాగస్వామిలో ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరో తప్పు చేస్తుంటారని చెబుతున్నారు. అనవసర కోపాలు : చిన్న విషయానికే చిరాకు పడడం, కోప్పడడం, అరవడం వంటివి వీరి ప్రవర్తనలో ఎక్కువగా గమనించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.జుట్టు విపరీతంగా రాలుతోందా? – 'హెయిర్ ట్రిమ్' చేస్తే ప్రయోజనం ఉంటుందా?భావోద్వేగాలపై దెబ్బ : శారీరకంగా, మానసికంగానే కాదు, భావోద్వేగాల పైనా భాగస్వామి దెబ్బకొడుతుంటారని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, భాగస్వామి మాటలు, చేల్ని బట్టి వారి హింసాత్మక ధోరణిని పసిగట్టచ్చని అంటున్నారు.మీరు ఏం చేసినా తప్పేనా?: మీపై అసూయాద్వేషాల్ని పెంచుకుంటారట. ఇలాంటి వాళ్లకు మీరు చేసే పనులు, మాట్లాడే మాటలు రుచించవని నిపుణులు చెబుతున్నారు. ప్రతి విషయంలోనూ అంటున్నారు.మీరు ఏం చేసినా తప్పేనా?: మీది తప్పన్నట్లుగా, వారిదే కరక్ట్ అన్నట్లుగా ప్రవర్తిస్తుంటారని అంటున్నారు. తద్వారా మీ ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని తెలియజేస్తున్నారు. నిర్లక్ష్యం చేయడం : అనుబంధంలో ముందు మీతో బాగానే వ్యవహరిస్తారని నిపుణులు చెబుతున్నారు. మీపై ప్రేమ కురిపిస్తారట. కానీ, రాన్రానూ మీపై ప్రేమ తగ్గిపోవడం, మిమ్మల్ని నిర్లక్ష్యం చేయడం, మీ కాల్స్ లేదా మెసేజ్?లకు స్పందించకపోవడం వంటివీ ప్రమాద సూచికలే అని అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు.ం రాజీపడరు : ఆరోగ్యకరమైన అనుబంధంలో అర్థం చేసుకోవడం, సర్దుకుపోవడం లాంటివి ఉంటాయి. కానీ, మిమ్మల్ని వేధించాలని చూసే భాగస్వామి ఏ విషయంలోనూ రాజీ పడరని, మీతో ఏకీభవించరని, వాళ్ల మాటే చెల్లుబాటయ్యేలా వ్యవహరిస్తారని నిపుణులు చెబుతున్నారు.ఫ్రెండ్స్ సర్కిల్ : ఒక వ్యక్తితో బంధాన్ని ఏర్పరచుకునే ముందు.. వారికి ఫ్రెండ్స్? సర్కిల్ ఉందో, లేదో చూసుకోవడమూ ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే, తనకు స్నేహితులు లేరంటే తన వ్యక్తిత్వం అంత మంచిది కాకపోవచ్చనడానికి ఓ సంకేతమని.. అనుమానించడంలోనూ తప్పు లేదని చెబుతున్నారు. ముందు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసి కమిట్ అయినా.. ఆ తర్వాత జాగ్రత్తపడాలని సూచిస్తున్నారు.డేంజర్ బెల్స్! : 'అనుమానం పెనుభూతం!' అని పెద్దలు అంటుంటారు. వేధించే భాగస్వామిలో ఇది ఎక్కువగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ప్రతి విషయంలో మిమ్మల్ని అనుమానించడం, మీ ఫోన్ సంభాషణలు చాటుగా వినడం వంటివి చేస్తుంటారట.కాబట్టి, ఇలాంటి లక్షణాలు మీ భాగస్వామిలో కనిపిస్తే.. రాబోయే ప్రమాదాన్ని ముందే పసిగట్టి సరైన నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# యువత నుంచి రాజకీయ నేతలు ఇష్టపడే "లినెన్ ఫ్యాషన్" - ఒరిజినల్ ఎలా గుర్తుపట్టాలో తెలుసుకోండి!



లినెన్ (నార) దుస్తులు నయా ట్రెండ్?గా మారాయి. మధ్య వయస్కులు, రాజకీయ నాయకులు మాత్రమే కాదు, యువతా వీటి వైపు మొగ్గుచూపుతున్నారు. హుందాతో కూడిన లుక్, సౌకర్యం కోసం వీటికి జై కొడుతున్నారు. చాలామంది క్యాజువల్?గానే కాకుండా ఆఫీస్ వేర్?గా, పార్టీ వేర్?గానూ వాడుతున్నారు. ఇలాంటి దుస్తులు ధరిస్తే శరీరానికి బాగా తగులుతుంది. చెమట కూడా పట్టదు. ఏడాది పొడవునా ఉక్కపోత, వేడి వాతవరణం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో వీటి వాడకం బాగా పెరుగుతోంది. ఒకప్పుడు రాజకీయ నాయకులు అంటే ఖద్దరు దుస్తులు మాత్రమే ధరించేవారు. వారు ఇప్పుడు లినెన్?లోకి మారారు.ప్యూర్ లినెన్ : 100% లినెన్?తోనే తయారు చేస్తారు. ధర, నాణ్యత రెండూ ఎక్కువే. త్వరగా ముడతలు పడుతుంది. మెయింటెనెన్స్ ఎక్కువ. ఒకసారికి మించి వేయలేము.కాటన్ బ్లెండ్ : కాటన్, లినెన్ కలిపి తయారు చేస్తారు. ప్యూర్ లినెన్ కంటే మెత్తగా ఉంటాయి. అంతగా ముడతలు పడవు. ధర కాస్త అందుబాటులో ఉంటుంది.సిల్క్ బ్లెండ్ : లినెన్?కు సిల్క్ కలపటం వల్ల వస్త్రానికి ఒక రకమైన మెరుపు వస్తుంది. ఇంట్లో శుభకార్యాలు, పెళ్లిళ్ల, పండగలు లాంటి సందర్భాల్లో ధరించటానికి ఈ దుస్తులు అనువుగా ఉంటాయి. అయితే, ధర చాలా ఎక్కువవిస్కోస్ బ్లెండ్ : ఈ దుస్తులు శరీరానికి అతుక్కుపోయేలా సాఫ్ట్?గా ఉంటాయి. వెస్ట్రన్ డ్రస్సులకు ఇది బాగుంటుంది.తక్కువ బడ్జెట్?లో, ముడతలు ఎక్కువగా పడకూడదనుకుంటే కాటన్ 60 శాతం, లినెన్ 40 శాతం లేదా రెండూ 50 శాతం చొప్పున ఉన్నవి కొనుక్కోవటం మంచిది.ఎలా గుర్తుపట్టాలి? : చేత్తో గట్టిగా నలిపితే వెంటనే ముడతలు పడతాయి. అలా కాకపోతే అది ప్యూర్ లినెన్ కాదని అర్థం. అంతేకాదు, ఈ దుస్తుల్లో అక్కడక్కడ దారాలు కాస్తా లావుగా, అసమానంగా కనిపిస్తాయి. వాటిని స్లబ్స్ అంటారు. ఇది లినెన్ సహజ సిద్ధమైన అందం.గ్లోయింగ్ స్కిన్? కావాలా? – ఈ ఫేస్ ప్యాక్స్ ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణు లుఅందుబాటు ధరల్లోనే :40–60 శాతం వరకూ కాటన్ లేదా విస్కోస్?తో బ్లెండ్ చేసిన లినెన్ షర్టులు, కుర్తాలు, ప్యాంట్లు, షార్టులు రూ. 600–రూ.1500 లోపు లభిస్తున్నాయి.

100 శాతం ప్యూర్ లినెన్?తో తయారైన దుస్తులు రూ.1500 –రూ. 4500 లోపు లభిస్తున్నాయి. ప్రొఫెషనల్స్, బ్రాండ్ క్వాలిటీ కోరుకునే వారు వీటి వైపు మొగ్గు చూపుతున్నారు.ఐరిష్/బెల్జియన్ లినెన్ (ఇంపోర్టెడ్ లినెన్?తో) తయారయ్యే ప్రీమియం సూట్లు, డిజైనర్ దుస్తుల ధరల రూ. 5 వేలు లేదా ఆ పైన ఉంటున్నాయి

# ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు ఆగస్టు 21 లేదా 28నా పండితులు ఏం చెబుతున్నారు?



పరమ పవిత్రమైన శ్రావణ మాసంలో సిరులు కురిపించే వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు తప్పకుండా ఆచరిస్తారు. సాధారణంగా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం సంప్రదాయం. అయితే ఈ ఏడాది శ్రావణ మాసంలో 5 శుక్రవారాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు ఆచరించాలి అనే విషయంలో కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో అసలు వరలక్ష్మీ వ్రతం గురించి శాస్త్రం ఏమి చెబుతోంది? ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని ఎప్పుడు ఆచరించాలి? పండితులు ఏమి చెబుతున్నారు? తదితర ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### వరలక్ష్మీ వ్రతం విశిష్టత

ఏడాది మొత్తం మహిళలు ఎదురు చూసే వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలోనే వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు వరాలు ప్రసాదించే వరలక్ష్మీదేవిని కలశంలో ఆవాహన చేసి, షోడశోపచార పూజ, అష్టోత్తర శతనామ పూజలు, తోరపూజ, ముత్తైదువులకు వాయనాలు ఇవ్వడం, తాంబూలదానం మొదలైన కార్యక్రమాలతో ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు. కుటుంబ అభివృద్ధి, సుమంగళితనం, సంతాభివృద్ధి, సిరిసంపదలు, యోగక్షేమాల కోసం సుమంగళి స్త్రీలు ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. అయితే ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం తేదీపై కొంత గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఏ రోజు ఈ వ్రతాన్ని ఆచరించాలి? పండితులు ఏమి చ? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.

### పౌర్ణమి ముందు శుక్రవారం

తెలుగు పంచాంగం ప్రకారం సాధారణంగా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండవ శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని స్కంద పురాణంలో వివరించి ఉంది. అయితే ఈ ఏడాది శ్రావణ మాసంలో 5 శుక్రవారాలు రావడం వల్ల వరలక్ష్మీ వ్రతం విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది.

### రెండో శుక్రవారమా! పౌర్ణమి ముందు శుక్రవారమా!

ఆగస్టు 21, శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం. సాధారణంగా ఎవరైనా ఈ రోజునే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. అయితే ఆగస్టు 28, పౌర్ణమి తిథి, శ్రావణ మాసం మూడో శుక్రవారం రెండూ కలిసి రావడం వల్ల ఈ గందరగోళం ఏర్పడింది. పౌర్ణమికి ముందు శుక్రవారం అయినా పౌర్ణమితో కూడిన శుక్రవారం అయిన ఒకటే అని శాస్త్రం చెబుతోంది. ఈ క్రమంలో ఆగస్టు 28 నే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు.

### ఈ ఏడాది ప్రత్యేకం

శ్రీ వరలక్ష్మీ వ్రత నిర్ణయంలో ఈ ఏడాది కొంత ప్రత్యేకత ఉంది. శ్రావణ పౌర్ణమి తిథి శుక్రవారాన్ని స్పృశించడం వల్ల ధర్మనిర్ణయంలో పేర్కొన్న 'నోపాంతే భార్గవాదినే' అనే నియమం ప్రకారం పూర్ణిమ తిథి వచ్చిన శుక్రవారం రోజునే వరలక్ష్మీ వ్రతం ఆచరించవచ్చనే నియమం వర్తిస్తుంది. ఆ ప్రకారంగా చూస్తే ఆగస్టు 28 నే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పంచాంగ కర్తలు స్పష్టం చేస్తున్నారు. అయితే ఇక్కడ ఒక విషయాన్ని తప్పక గుర్తుంచుకోవాలి.

### శృంగేరి పీఠంలో ఇలా

శృంగేరి శ్రీ శారదా పీఠం సంప్రదాయంలో వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన ప్రధాన పూజలు, వ్రతం సాయంకాలం ఆచరిస్తారు. అయితే ఆగస్టు 28 న పూర్ణిమ తిథి సాయంత్రానికి లేనందున ఈ సంప్రదాయాన్ని అనుసరించి సాయంకాలం వ్రతం ఆచరించే వారు ఆగస్టు 21, రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు. ఉదయం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే వారు మాత్రం ఆగస్టు 28, మూడో శుక్రవారం రోజునే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నారు. ఈ విధంగా ఈ సంవత్సరం రెండు ఆచరణ విధానాలు ఉండడం వలన కొంత ప్రత్యేకత నెలకొంది.

### అన్ని శుక్రవారాలు ఆచరణ యోగ్యమే!

అయితే ఈ సందర్భంగా ఒక విషయం గుర్తుంచుకోవాలి. శ్రావణ మాసంలో వచ్చే ఏ శుక్రవారం రోజైనా వరలక్ష్మీ వ్రతం నోచుకోవడం శాస్త్ర సమ్మతమే! కాబట్టి అనవసర గందరగోళాలు, భయాలు పక్కన పెట్టి మనకు వీలు కుదిరిన శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిద్దాం. భక్తితో చేసే పూజలు స్వీకరించడానికి, వరాలు కురిపించడానికి ఆ సిరుల తల్లి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. కావాల్సిందల్లా నిర్మలమైన భక్తిశ్రద్ధలు మాత్రమే!

### మనం కూడా ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని

పండితులు, పంచాంగ కర్తలు చెప్పిన సూచనలుఅనుసరించి సాయంకాలం వ్రతం ఆచరించే వారు ఆగస్టు 21, రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు. ఉదయం వరలక్ష్మీ వ్రతాన్ని పాటిస్తూ జరుపుకుందాం. ఆ శ్రీలక్ష్మీదేవి అనుగ్రహంతో సిరిసంపదలు పొందుదాం.

### ఓం శ్రీ మహాలక్ష్మి దేవ్యై నమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఒలింపిక్స్ లో సత్తా చాటటమే ధ్యేయం

**- కామవరపుకోట మండలానికి పేరు తేవాలి**

**- యువ అథ్లెటిక్ పెద్దింటి రామ్ చరణ్**






**కామవరపుకోట: ఆగస్టు 16,** ఒలింపిక్స్ లో పాల్గొని సత్తా చాటటమే తన ధ్యేయమని కామవరపుకోట మండలం తూర్పుయడవెల్లి గ్రామానికి చెందిన పెద్దింటి రామ్ చరణ్ అనే యువ అథ్లెటిక్ పేర్కొన్నారు. ఒలింపిక్స్ లో స్థానం సంపాదించడంతో పాటు , రికార్డు స్థాపించాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్నట్లు రామ్ చరణ్ పేర్కొన్నారు. అందులో భాగంగా ఆదివారం రాత్రి 1:30 కు కామవరపుకోట చెక్పోస్ట్ వద్ద నుండి బయలుదేరి బొరంపాలెం అడ్డరోడ్డు, దేవులపల్లి , జంగారెడ్డిగూడెం, వేగవరం, తాడువాయి, జీలుగుమిల్లి నుండి అశ్వరావుపేట రింగు వరకు తన తొలి ప్రయత్నాన్ని ప్రారంభించారు. 60 కిలోమీటర్ల ఈ దూరాన్ని 4 గంటల 22 నిమిషాల్లో చేరుకున్నట్లు రామ్ చరణ్ తెలిపారు. ఆన్లైన్ ద్వారా తనకు ఊనగట్లకు చెందిన బొర్రా రాజేష్ పరిగెత్తే విధానాల్లో మెలకువలు చెబుతున్నట్లు రామ్ చరణ్ తెలిపారు. 2022లో 600 మీటర్స్ పరుగు పందెంలో రాష్ట్రం తరపున జరిగిన పోటీలలో ఉత్తరప్రదేశ్లో ప్రతిభ చాటి చెప్పినట్లు తెలిపారు. ఆ ఉత్సాహంతోనే ఆంధ్రప్రదేశ్ తరపున రానున్న ఒలింపిక్స్ లో పాల్గొని దేశానికి పతకాన్ని తీసుకురావడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ఫిట్నెస్ పెంచుకోవడం కోసం క్రీడా ప్రాంగణంలో శిక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. తనకు సహకరిస్తున్న తన తల్లిదండ్రులు పెద్దింటి వెంకట దుర్గారావు, వెంకట్ లక్ష్మి కి, సహచర మిత్రులు నారాయణ, ధనుష్, రఘు శ్రీనివాసులకు రామ్ చరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వం తరపున తనను గుర్తించి ప్రోత్సహించాలని, తన తల్లిదండ్రులకు, తాను పుట్టిన ఊరికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చి పెట్టడమే తన ముందున్న లక్ష్యమని రామ్ చరణ్ పేర్కొన్నారు. పట్టుదలతో ముందుకు సాగుతున్న రామ్ చరణ్ లక్ష్యం నెరవేరడానికి మన వంతు మనం కూడా సహకరిద్దాం.

## సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**-ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి**



**ఏలూరు, ఆగష్టు, 16 :** సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్లో ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర సంగ్రామ సమయంలో తెల్లదొరలను దేశం నుండి తరిమివేయడంలో ఆయన చూపిన పోరాటం నేటి యువతరానికి స్పూర్తిదాయకమన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న ఒక సంఘ సంస్కర్త. అంటరానితనానికి వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారని, అట్టడుగు వర్గాలు, గ్రామీణ సమాజాల అభ్యున్నతికి, వారి హక్కుల కోసం కృషి చేశారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న రైతు--కార్మిక పక్షపాతి అని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## గోడకూలి విద్యార్థి అరుణ్ తేజ మృతి చెందటంపై మంత్రి కొండపల్లి దిగ్భ్రాంతి




**విజయనగరం, ఆగస్టు 17 :** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహారీ కూలీ పదో తరగతి విద్యార్థి మృతిచెందడం చాలా బాధాకరమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. అరుణ్తేజ అనే పదో తరగతి విద్యార్థి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ఈ విషయంపై విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ గారు వెంటనే స్పందించి మృతి చెందిన విద్యార్థికి ప్రభుత్వం తరపున రు. 5 లక్షల పరిహారం అందజేయడంతో పాటు గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అలాగే స్థానిక మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి గారు ప్రమాదంపై దర్యాప్తుకు ఆదేశించినట్టు మంత్రి కొండపల్లి తెలిపారు. విద్యార్థుల విషయంలో విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

# ఉత్తరాంధ్రలో నూతన చరిత్ర ఆవిష్కృతమైన రోజు

**- అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం**

**- భూములు ఇచ్చిన రైతన్నలకు కృతజ్ఞతలు**

**బి ఎర్ర బస్సు రాదన్న ప్లేసులో ఎయిర్ బస్ రాకపోకలు**

**బి వైజాగ్ ఎయిర్పోర్ట్ సిబ్బంది ఎమోషనల్ త్యాగం**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**



**విజయనగరం, ఆగస్టు 17,** ఉత్తరాంధ్రలో ఆగస్టు 17 వ తేదీ నూతన చరిత్ర ఆవిష్కృతమైన రోజుగా అభివర్ణించుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం భోగాపురం అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి విమానాల రాకపోకలు ప్రారంభించడంతో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారమైందని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. లాంఛనంగా సోమవారం నుండి విమానాల రాకపోకలు సాగించటాన్ని చూడటం చాలా గర్వంగా ఉందన్నారు. గొడ్డలి పార్టీ అధినేత, వైకాపా నాయకులు ఎర్ర బస్సు కూడా రాదన్న ప్లేస్ కు ఎయిర్ బస్సు రావడం చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. ఈ సందర్భంలో విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతన్నలందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అతి తక్కువ సమయంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. సోమవారం కేంద్ర విమానయాన శాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు సారథ్యంలో విమానాశ్రయం నుండి రాకపోకలు సాగించిన ప్రయాణికులకు స్వాగతం పలకడం జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా మార్చే బృహత్తరమైన, సుందరమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే కాకుండా ప్రపంచంలో గుర్తింపు సాధిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలందరూ కూడా హర్షధ్వానాల మధ్య విమానాశ్రయాన్ని స్వాగతించటం గర్వంగా ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

**వైజాగ్ విమానాశ్రయ సిబ్బంది ఎమోషనల్ త్యాగం**

వైజాగ్ విమానాశ్రయానికి వీడ్కోలు పలుకుతూ సిబ్బంది కన్నీటి పర్యంతమవటం వారి ఎమోషనల్ త్యాగాన్ని చాటి చెప్తుందన్నారు. గత ఎంతో కాలంగా ఉద్యోగ విధులు నిర్వహించి ఆ ప్రాంతంపై మక్కువ పెంచుకుని ప్రయాణికుల రాకపోకల సందర్భంలో చేదోడువాదోడుగా ఉన్న వారందరి త్యాగాన్ని వెలకట్టలేమని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. సాధారణంగా ఇరుగుపొరుగు వారితో కొన్ని రోజులు స్నేహం చేసి ఇతర ప్రాంతాలకు వెళుతుంటేనే తట్టుకోలేనంత బాధ ఉంటుందని, సుమారు 60 సంవత్సరాలుగా ఉద్యోగ విధులు చేసిన సంస్థను విడనాడటం మనసుకు చాలా బాధ కలిగిస్తుందన్నారు. అందులో ఆంధ్ర ప్రాంత ప్రజలు అంటే ప్రేమకు, ఆప్యాయతకు, మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం మన ప్రాంత ఔన్నత్యాన్ని కొనియాడటం మనం చూస్తూనే ఉంటామని, భావోద్వేగములతో ముడిపడి ఉన్న విమానాశ్రయ ఉద్యోగ బంధాన్ని జీర్ణించుకోవడం కష్టమేనన్నారు. మొన్నటి వరకు వైజాగ్ విమానాశ్రయం నుండి రాకపోకలు సాగించిన వాడినేనని, నాకు కూడా ఆ ప్రాంతాన్ని, అక్కడ సిబ్బంది ఆత్మీయత దూరమవటం మనసులో తీవ్రమైన బాధను, ఆవేదనను కలిగిస్తుందన్నారు. వైజాగ్ అనేది ఎప్పటికీ ఒక వండర్ఫుల్ సిటీ అని, రానున్న రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీచ్ కారిడార్ తో మరింత సుందరంగా మారుతుందనే ఆశాభావం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వ్యక్తం చేశారు.

## బోట్ క్లబ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**- ట్రాఫిక్ ఆంక్షలు , ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ వెల్లడి**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్ )** హైదరాబాద్లోని అమరుల స్మారక స్థూపం సమీపంలో ఉన్న బోట్ క్లబ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన , విగ్రహావిష్కరణ కార్యక్రమం నేపథ్యంలో సాయంత్రం 4:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు పలు మార్గాల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని జాయింట్ సీపీ పేర్కొన్నారు. ఇక్బాల్ మీనార్ నుండి ఓల్డ్ అంబేద్కర్ జంక్షన్ వరకు మరియు ఇరువైపులా ఉన్న రహదారులు, ఎన్టీఆర్ మార్గ్ పరిసర ప్రాంతాలలోవాహనదారులు ఈ మార్గాల్లో ప్రయాణించకుండా, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు. ట్రాఫిక్ రద్దీ , తాజా సమాచారం కోసం తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలైన ఫేస్బుక్ (www.facebook.com/HYDTP ఎక్స్ (www.twitter.com/HYDTP) లను పరిశీలించాలని సూచించారు. అత్యవసర ప్రయాణ సహాయం లేదా ట్రాఫిక్ సంబంధిత సాయం కోసం ట్రాఫిక్ హెల్ప్లైన్ నంబర్ 9010203626 ను సంప్రదించాలని, నగర వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ విజ్ఞప్తి చేశారు.

# పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన అర్జీలు పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులుపై చర్యలు తప్పవు.

**- ఫిర్యాదుదారులు వద్ద స్నేహపూరిత వాతావరణంలో ఫిర్యాదులు స్వీకరించారు.**

**- దివ్యాంగులు చెంతకు వెళ్ళి అర్జీలను స్వీకరించన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ..**



**ఏలూరు, ఆగస్టు 17:** జిల్లా కలెక్టరేటు గోదావరీసమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ (మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా. యం.జె.అభిషేక్ గౌడ,అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ధరఖాస్తులు పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించ వద్దని, కొంతమంది అధికారులు క్రింద స్థాయి సిబ్బంది దగ్గరకు పంపిస్తున్నారని, కొందరు నాపరిధి లోనిది కాదని సమాధానం చెబుతున్నారని ఇది క్షమించరాని నేరమని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారుని వద్దకు వెళ్ళి వారితో ఫ్రెండ్లీగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అన్నారు. ధరఖాస్తులు పరిష్కారంలో అర్జీదారులు నుండి ఒక్కఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులుపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

**ఈ రోజు వచ్చిన అర్జీలలో కొన్ని.**

కామవరపుకోట మండలం సాగిపాడు - వీరంపాలెంకు చెందిన అమృతల గోయమ్మ నేను దివ్యాంగురాలును పెన్షన్ రూ 6 వేలు వస్తున్నాయని, తల్లిదండ్రులు చనిపోయారని ఉండుటకు ఇల్లు కూడా లేదని నాకు ఉపాధి అవకాశం కల్పించాలని అర్జీని ఇచ్చారు, దెందులూరు మండలం కొత్తపల్లి - వేగవరం గ్రామానికి చెందిన వరికూటి మార్తమ్మ మాకు 50 సెంట్లు భూమి ఉందని, భర్త మరణించారని ఆ భూమిని నా పేరున ఆన్లైన్ చేయించాలని కోరారు, టి.నరసాపురం మండలం తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన రేగాళ్ల పుల్లయ్య మా అబ్బాయిలు, కోడళ్ళు కనీసం భోజనం కూడా పెట్టుటలేదని, నేను పంచి ఇచ్చిన ఆస్తిని నాపేరున బదలాయించాలని కోరారు, ఏలూరు మండలం మల్కాపురం గ్రామనివాసి జంపన వెంకటనారాయణ నాకు ఒక్క ఎకరం పొలం ఉంది పట్టాదారు పాసు పుస్తకం కూడా ఉంది, కాని ఆన్లైన్ లో 5 సెంట్లు భూమి మాత్రమే చూపిస్తుందని న్యాయం చెయ్యాలని అర్జీని సమర్పించారు, పోలవరం మండలం కొమ్ముగూడెం గ్రామనివాసి బాదావతు పార్వతి నేను ఐటిడిఏ ద్వారా వసతి వసతిగృహంలో 18 ఏళ్ళుగా పనిచేస్తున్నాను, రాత్రిపూట విధులు నిర్వహించాలని, నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని, నాకు దివ్యాంగులు పిల్లలు ఉన్నారని న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, పాల్గొన్నారు.

## హైదరాబాద్ రన్--2026 సజావుగా నిర్వహణకు సమన్వయ సమావేశం

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్** హైదరాబాద్ రన్--2026ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ రన్--2026కు సంబంధించిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్ప్రీత్ సింగ్, డీసీపీ ట్రాఫిక్--× సంక్రాంతి రవి కుమార్, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్--× జి. హనుమంతరావు, ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్ ఖాన్, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ అధికారులు, ఎన్ఎండీసీ హైదరాబాద్ రన్నర్స్ నిర్వాహకులు పాల్గొన్నారు. హైదరాబాద్ రన్--2026లో భాగంగా 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్, 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 10 కిలోమీటర్ల రన్, 5 కిలోమీటర్ల రన్ నిర్వహించనున్నారు. ఈ రన్లు ఆగస్టు 29, 30 తేదీల్లో జరగనున్నాయి. 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్ హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమవుతాయి. 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల రన్లు మాదాపూర్లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ నుంచి ప్రారంభమై, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలిలో ఉన్న జి.ఎం.సి. బాలయోగి అథ్లెటిక్ స్టేడియం వద్ద ముగుస్తాయనితెలిపారు. ఈసమావేశంలో రన్ మార్గాల్లో ట్రాఫిక్ నిర్వహణ, రూట్ ఏర్పాట్లు, పోలీస్ సిబ్బంది బందోబస్తు, భద్రతా చర్యలు, పాల్గొనే రన్నర్లకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులు చర్చించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్, సైన్ బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టే అంశాలను కూడా సమీక్షించారు. హైదరాబాద్ రన్--2026ను సురక్షితంగా, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపడుతోందన్నారు.

# పెద్ద కాపర్తిలో ఆలయ పున: నిర్మాణా భూమి పూజ కార్యక్రమం



**చిట్యాల,ఆగస్టు 17** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ శ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సుమారు 600 - 700 సంవత్సరాలు గల అత్యంత పురాతనమైన శివాలయం, కాకతీయ రాణి రుద్రమదేవి సేనాధిపతి గోన గన్నారెడ్డి నిర్మించిన ఈ దేవాలయ గర్భాలయంలోని శివలింగం, ప్రాణవట్టం, నంది, వినాయకుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు పూర్వం ముష్కరుల దండయాత్రలో ధ్వస్వం చేయబడ్డాయి. ప్రస్తుతం అవి శిథిలా వ్యవస్థలో ఉన్నాయి. సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని వేద పండితులు మంత్రోచాటనతో ధూప దీప నైవేద్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ , ఏలేశ్వరం అమరేష్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ పున:నిర్మాణ (భూమి పూజ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన పున: నిర్మాణ నమూనా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నారాయణ మధుసూదన్ గుప్తా, ఉపాధ్యక్షులు చింతకింది తిరుమలయ్య, ఏర్పుల మల్లీశ్వరి వెంకటేశం కార్యదర్శి నీలకంఠం నరేష్ కోశాధికారి నారాయణ రమేష్ గుప్తా, రవీందర్ గుప్తాకమిటీ సభ్యులు ఏర్పుల సత్తయ్య, ఏదుల్ల లక్ష్మమ్మ, గుజ్జర్ యాదగిరి, ఏర్పుల లక్ష్మమ్మ, ఆవుల జానయ్య, బండారి వెంకన్న,నల్లవెల్లి బుచ్చమ్మ, పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చొరవతో అంగన్‌వాడీ సిబ్బందికి పెరిగిన రిటైర్మెంట్ బెనిఫిట్స్

**హైదరాబాద్ :** అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వం పెంచిన సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను అందిస్తోంది. 65 ఏళ్ల వయస్సులో పదవీ విరమణ చేసే వారికి మాత్రమే కాకుండా, 60 ఏళు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగినా పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో అంగన్‌వాడీ



సిబ్బంది సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను ప్రజా ప్రభుత్వం 2025 మే 30న పెంచింది. 2023లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1 లక్ష, అంగన్‌వాడీ హెల్పర్లు, మినీ అంగన్‌వాడీ వర్కర్లకు రూ.50 వేలుగా ఉన్న బెనిఫిట్స్‌ను పెంచారు.కొత్త ఉత్తర్వుల ప్రకారం 65 ఏళ్ల వయస్సులో విధుల నుంచి వైదొలిగే అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ అందిస్తున్నారు.అదేవిధంగా 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగిన సందర్భంలోనూ ఇదే ప్రయోజనాలను వర్తింపజేస్తున్నారు. వాలంటరీ డిస్‌ఎంగేజ్‌మెంట్ బెనిఫిట్ కింద అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున అందించే అవకాశం కల్పించారు.రూ.15.61 కోట్ల చెల్లింపు2026--27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2,572 మంది అంగన్‌వాడీ సిబ్బంది ఖాతాల్లో మొత్తం రూ.15,61,10,000 సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌గా జమ చేశారు.ఇందులో 473 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.4.73 కోట్లు, 1,930 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.9.65 కోట్లు చెల్లించారు. పెంచిన బెనిఫిట్స్ ప్రకారం మరో 14 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.28 లక్షలు, 59 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.59 లక్షలు అందించారు.ఇక గతంలో అమల్లో ఉన్న ఉత్తర్వుల ప్రకారం మరో 96 మంది అంగన్‌వాడీ సిబ్బందికి రూ.36.10 లక్షలు చెల్లించారు. గత ప్రభుత్వ హయాంలో పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీ సిబ్బందికి కూడా ప్రస్తుత ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించింది.అంగన్‌వాడీ సిబ్బందికి పదవీ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా సేవలందించిన వారికి గౌరవప్రదమైన ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి

**-మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**-పాత్రికేయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి వినీతి**

**హైదరాబాద్ :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేయడం సరికాదని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు.సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి సమర్పించారు.కేబుల్, ఐపీ న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్ ఇవ్వాలిరాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. అదేవిధంగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారిత న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కేబుల్ ఛానళ్లకు జిల్లాస్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.



**జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు**

అక్రెడిటేషన్ కార్డులు మంజూరవుతున్నప్పటికీ జర్నలిస్టులకు హెల్త్ కార్డుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫెడరేషన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు**

సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం చట్టపరమైన మార్గాలను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా ఈ పథకంలో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రత్యేకంగా సహాయం, సంక్షేమ చర్యలు అందించాలని కోరారు.ప్రకటనల పెండింగ్ బిల్లులు చెల్లించాలిచిన్న, మధ్యతరహా పత్రికలకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రకటనల బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్‌లో చేర్చి వాటి మనుగడకు సహకరించాలని కోరారు.

**రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్**

సీనియర్, రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని ఫెడరేషన్ కోరింది. జర్నలిస్టుల పిల్లలు ఎంతవరకు చదువుకున్నా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది.అలాగే జర్నలిస్టులందరికీ ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం అందించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు.మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎస్.రవికుమార్ తదితరులు ఉన్నారు.

# సేవాగుణం ఉన్న నాయకుడు సూర్యం అన్న

**- ఆసత్య ఆరోపణలు మానుకోవాలి**

**- ఖబర్దార్ గుంటూరు సతీష్ రెడ్డి**

**యూత్ కాంగ్రెస్ తాడ్వాయి మండలం అధ్యక్షుడు కోడి సతీష్ కుమార్**

**ములుగు:** గుంటూరు సతీష్ రెడ్డి మాయువనేత, యువతకు మార్గదర్శి సూర్య అన్నపై అసత్య ఆరోపణలు వెనక్కు తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలి ములుగు నడి గడ్డ గట్టమ్మ తల్లి సన్నిధిలో చర్చకు సిద్ధమా గుంటూరు సతీష్ రెడ్డికి సవాల్ విసిరిన యూత్ కాంగ్రెస్ తాడ్వాయి మండలం అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ యువనేత, యువతకు మార్గదర్శి,తల్లిబాటలో అనునిత్యం పేద ప్రజలకు తోడుంటూ సేవాగుణం ఉన్న నాయకుడు సూర్య అన్న యువతలో క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకు నిర్వహించిన టోర్నమెంట్ కు, బెట్టింగ్ లతో సంబంధం ఏమిటి?మతిభ్రమించి మాట్లాడుతున్నావా? మా ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత శ్రీమతి సీతక్క సూర్య అన్నని విమర్శించే స్థాయిలో నువ్వు



ఉన్నావా ఒక్కసారి నీమొహం అద్దంలో చూసుకో, ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్, ఒక్క కెమెరా ముందు పెట్టుకొని పదే పదే అబద్దాలు మాట్లాడితే ప్రజలు నమ్మరు, ఖబర్ధార్ సతీష్ రెడ్డి మీసారూ లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని రేవంతన్న చేతిలో పెడితే క్రమ క్రమంగా గాడిలో పెడుతున్నాడు ప్రజా నాయకులు మాసీతక్క సూర్యాన్నను విమర్శలు చేస్తే ములుగులో అడుగు పెట్టలేవు ఖబర్దార్. కోడి సతీష్ కుమార్

# మాజీ రేడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి చిల్లర రాజకీయాలు వద్దు చిల్లర వేషాలు మానుకోవాలి

**●యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్నపై అసత్య ఆరోపణలు సరికాదు**

**●మంత్రి సీతక్క, రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజా సూర్యపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇర్ప సునీల్ దొర**

**ములుగు:** ములుగు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రి సీతక్క ఆమె తనయుడు కుంజా సూర్య అన్నపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇర్ప సునీల్ తీవ్రంగా ఖండించారు.యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తూ యువతా అన్ని రంగాల్లో రాణించాలి అని క్రికెట్టోర్నమెంట్‌ఏర్పాటుచేశారు యువతకు అండగా నిలుస్తున్న కుంజా సూర్య అన్నపై నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు యువతను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందిస్తూ, ప్రతిభ కలిగిన యువతకు ఆర్థిక సహాయం చేస్తూ సూర్య అన్న ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారుబెట్టింగ్ మాఫియాతో సంబంధాలు ఉన్నాయంటూ కుంజా సూర్య అన్నపై, ఇసుక దందా అంటూ మంత్రి సీతక్కపై



చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిఎ డ్డారుములుగు కలెక్టరేట్ భవన నిర్మాణానికి సంబంధించిన నిధులపై కూడా బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి పనులకు ఎవరు కృషి చేశారో, నిధులు ఎలా మంజూరయ్యాయో ప్రజలకు వాస్తవాలు తెలుసని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ములుగులో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తుంటే, వాటిని చూసి ఓర్వలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు సభా ప్రాం గణంలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డితో సమన్వయంతో ములుగు నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతుండటాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు అభివృద్ధిపై మాట్లాడాల్సిన బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలు, అసత్య ప్రచారాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలకే పరిమితం కావడం వారి రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెడుతోందని విమర్శించారు .అభివృద్ధిని అడ్డుకోలేక అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరు.అని ఇర్ప సునీల్ దొర హెచ్చరించారురాజకీయ లబ్ధి కోసం శవాలపై పేలాలు ఏరుకునే స్థాయికి దిగజారి రాజకీయాలు చేయడం సరికాదని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని సూచించారు.ఇకనైనా మంత్రి సీతక్క గ కుంజా సూర్యఅన్నపై వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేయడం, తప్పుడు కథనాలు ప్రచారం చేయడం మానుకోవాలని రేడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డికి, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులకు జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర ఘాటుగా హెచ్చరించారు.రాజకీయాలు చేయండి కానీ నైతిక విలువలతో చేయండి. ప్రజల కోసం పోరాడండి.. కానీ అసత్య ప్రచారాలతో కాదు. అని వారు స్పష్టశీ చేశారు

# 'ఆంధ్రజ్యోతి' ఫోటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరావుకు రాష్ట్ర స్థాయి అవార్డు



**కూకట్‌పల్లి:** తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూస్ ఫొటో కాంపిటీషన్--2026లో కూకట్‌పల్లి 'ఆంధ్రజ్యోతి' ఫోటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరావు రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు.ఫుట్‌పాత్‌లపై జీవనోపాధి కోసం వ్యాపారాలు చేసుకుంటూ జీవ నం సాగిస్తున్న చిరు వ్యాపారుల జీవితాలను, వారి కష్టాలను ప్రతిబింబించేలా నాగేశ్వరావు తీసిన ఫొటోకు ఈ అవార్డు లభించింది. ముఖ్యంగా, ఎన్ని కష్టాలు ఎదురైనా తమ పిల్లలను రాజుల్లా చూ సుకోవాలనే తల్లి ప్రేమను



ఆవిష్కరించేలా ఉన్న ఈ చిత్రం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది.ప్రజా స మస్యలను, సామాన్యుల జీవన చిత్రాలను వెలుగులోకి తీసుకురావడమే ఫోటో జర్నలిజం ప్రధాన లక్ష్యమని నాగేశ్వరావు అన్నారు. సమాజానికి ఉపయోగపడే కథనాలు, ప్రజల సమస్యలను ప్రతిబి ంబించే చిత్రాలకు మరింత ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. తన ఫొటోకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొంటూ, అవార్డు నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం అయినందుకు ఓర్చుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ములుగు:** , ములుగు జిల్లాలో తాడ్వాయి మండలం మేడారంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం కావడం వలన జీర్ణించుకోలేక అబద్ధపు ప్రచారాలు చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్కపై అసత్య ఆరోపణలు చేస్తున్న వై. సతీష్ రెడ్డి. ఖబడ్దార్‌రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ములుగు జిల్లా ను అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక చిల్లర మాటలు మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువనేత కుంజ సూర్య అన్నపై అసత్య ప్రచారాలు చేయడం సరైంది కాదు యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని వారు అన్ని రంగాలలో రాణించాలని క్రీడలలో ప్రోత్సాహం ఇస్తూ వారికి అండగా ఉన్నది సూర్య బెట్టింగ్ దందాలు చేయవలసిన దౌర్భాగ్యం సూర్యకి లేదు యువనేత సూర్య ప్రజలతో , యువతతో మమేకమై తిరుగుతుంటే ఓర్చుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ



నాయకులు సూర్య ఏగ్రామానికి వెళ్ళిన ప్రజలు , యువత ఘన స్వాగతం పలికే సందర్భాన్ని చూసి ఓర్చుకోలేక చిల్లరగా మాట్లాడుతున్న సతీష్ రెడ్డి ఖబడ్దార్ బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు తాడ్వాయి మండలాన్ని దత్తత తీసుకున్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తట్టెడు మట్టి కూడా పోయలేదు మీరు మీపార్టీ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హతకూడా మీకు లేదు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆలయం చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి మంత్రీ సీతక్క ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేశారునమస్తే తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ కరపత్రం వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు సమాచారం ప్రజలకు చేరవేయడం లో ముందున్న పత్రిక నమస్తే తెలంగాణ పత్రికబిఆర్ఎస్ పార్టీ నాయకులకు అధికారం లేకపోయే సరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని స్పష్టం చేశారు

# పెద్ద కాపర్తిలో ఆలయ పున: నిర్మాణా భూమి పూజ కార్యక్రమం

**చిట్యాల,ఆగస్టు 17**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ శ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సుమారు 600 - 700 సంవత్సరాలు గల అత్యంత పురాతనమైన శివాలయం, కాకతీయ రాణి రుద్రమదేవి సేనాధిపతి గోన గన్నారెడ్డి నిర్మించిన ఈ దేవాలయ గర్భాలయంలోని శివలింగం, ప్రాణవట్టం, నంది, వినాయకుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు పూర్వం ముష్కరుల దండయాత్రలో ధ్వస్వం చేయబడ్డాయి. ప్రస్తుతం అవి శిథిలా వ్యవస్థలో ఉన్నాయి. సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని వేద పండితులు మంత్రోచాటనతో ధూప దీప నైవేద్యం తెలంగాణ



రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ , ఏలేశ్వరం అమరేష్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ పున:నిర్మాణ (భూమి పూజ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన పున: నిర్మాణ నమూనా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నారాయణ మధుసూ దన్ గుప్తా, ఉపాధ్యక్షులు చింతకింది తిరుమ లయ్య, ఏర్పుల మల్లీశ్వరి వెంకటేశం కార్య దర్శి నీలకంఠం నరేష్ కోశాధికారి నారా యణ రమేష్ గుప్తా, రవీందర్ గుప్తాకమిటీ సభ్యులు ఏర్పుల సత్తయ్య, ఏదుల్ల లక్ష్మమ్మ, గుజ్జర్ యాదగిరి, ఏర్పుల లక్ష్మమ్మ, ఆవుల జానయ్య, బండారి వెంకన్న,నల్లవెల్లి బుచ్చమ్మ, పాల్గొన్నారు.

# రుతురాజ్ గైక్వాడ్ చెత్త కెప్టెన్..

## అతని కెప్టెన్సీలో సీఎస్కే ప్లే ఆఫ్స్ కూడా చేరదు

## రుతురాజ్ పై సంజూ శాంసన్ తీవ్ర విమర్శలు!!

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ చెత్త కెప్టెన్ అని ఆ జట్టు స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ అన్నట్లు ఓ ఫేక్ న్యూస్ నెట్టింట వైరల్ అవుతుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో సీఎస్కే ఫైనల్ కూడా చేరదని సంజూ అన్నట్లుగా ఉన్న ఈ పోస్ట్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఈ ఫేక్ పోస్ట్ అని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. ఏ ఇంటర్వ్యూలో కూడా సంజూ ఈ వ్యాఖ్యలు చేయలేదని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడుతూ స్పష్టం చేశాడు. సీఎస్కే తరఫున ఏ బాధ్యతలైనా చేపట్టేందుకు సిద్దంగా ఉన్నానని సంజూ అన్నట్లుగా ఈ ఫేక్ పోస్ట్‌ను క్రియేట్ చేశారు. 'రుతురాజ్ విఫలమయ్యాడు.. సీఎస్కే సారథ్య బాధ్యతలు అందుకునేందుకు సిద్దంగా ఉన్నారా 'అని ఇంటర్వ్యూయర్ ప్రశ్నించగా.. 'అవును. సీఎస్కే తరఫున ఏ బాధ్యతలైనా చేపట్టేందుకు రెడీగా ఉన్నా. కెప్టెన్‌గా నాకు అనుభవం ఉంది. రుతురాజ్ సారథ్యంలో సీఎస్కే సాధించిందేం లేదు.అతనో చెత్త కెప్టెన్. వరల్డ్ బెస్ట్ ఎలెవన్ ఇచ్చినా అతను ఏం చేయలేడు. కనీసం సీఎస్కేను ప్లే ఆఫ్స్ కూడా చేర్చలేడు. సీఎస్కే నాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇస్తే.. స్వీకరిస్తా. రుతురాజ్ ఏం చేయలేడు. అందుకే సీఎస్కే సారథ్య బాధ్యతలు చేపట్టాలనుకుంటున్నా.'అని సంజూ శాంసన్ అన్నట్లుగా ఫేక్ పోస్ట్ క్రియేట్ చేశారు. ఈ పోస్ట్‌పై స్పందించిన ఆకాశ్ చోప్రా.. ఫేక్ అని తేల్చేసాడు. అందరూ నమ్మదగిన రీతిలో రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇలాంటి ఇంటర్వ్యూ జరగలేదని స్పష్టం చేశాడు. 'సీఎస్కే తరఫున ఎలాంటి బాధ్యతలైనా చెప్పట్టేందుకు సిద్దంగా ఉన్నానని సంజూ చెప్పాడు. ఇది సరైనదే. నమ్మదగిన రీతిలోనేఉంది. ఇంటర్వ్యూయర్ రుతురాజ్ విఫలమయ్యాడు. సీఎస్కే సారథ్య బాధ్యతలు చెపడుతారా అని అడిగాడు. సంజూ.. అందుకు సిద్దంగా ఉన్నానని, సీఎస్కే కోసం ఏమైనా చేస్తానని, రుతురాజ్ సారథ్యంలోనే సీఎస్కే సాధించిందేం లేదన్నాడు. రుతురాజ్ చెత్త కెప్టెన్. అతను జట్టును ప్లే ఆఫ్స్ కూడా చేర్చలేడని చెప్పాడు. జనాలు ఈ పోస్ట్ చదివితే నిజమేనని అంటారు. సీఎస్కే కెప్టెన్సీకి సంజూనే సరైనవాడని కూడా అంటారు. అతనికి ఒక్క అవకాశం ఇవ్వాలని కూడా సూచిస్తారు. అయితే కొందరు మాత్రం




ఈ ఇంటర్వ్యూ లింక్ అడిగారు. అయితే ఈ ఇంటర్వ్యూ ఎక్కడా జరగలేదు. సంజూ శాంసన్ ఎక్కడా ఇలా చెప్పలేదు. ఇది ఫేక్ న్యూస్. అసలు ఈ తరహా ఇంటర్వ్యూనే జరగలేదు. సంజూ అనలేదు'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. 2024 నుంచి సీఎస్కే ప్లే ఆఫ్స్ చేరలేదు.

# చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా..




టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు.టెస్ట్ క్రికెట్‌లో 350 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. తద్వారా టెస్ట్‌ల్లో 350 వికెట్లతో పాటు 4000కిపైగా పరుగులు చేసిన రెండో భారత ఆల్‌రౌండర్‌గా నిలిచాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో రవీంద్ర జడేజా ఈ ఫీట్ సాధించాడు. శ్రీలంక కెప్టెన్ ధనంజయ డిసిల్వా,కేశర నువంతలను ఔట్ చేయడం ద్వారా ఈ ఘనతను అందుకున్నాడు. ఓవరాల్‌గా టెస్ట్‌ల్లో 350 వికెట్లు తీసిన ఐదో బౌలర్‌గా జడేజా నిలిచాడు. అతనికి ముందు అనిల్ కుంబ్లే(619), రవిచంద్రన్ అశ్విన్(537), కపిల్ దేవ్(434), హర్భజన్ సింగ్(417) మాత్రమే 350 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో ఇప్పటి వరకు జడేజా 4,095 పరుగులు చేశాడు. 350 వికెట్లతో పాటు 4000 ప్లస్ రన్స్ చేసిన నాలుగో ఆల్‌రౌండర్‌గా జడేజా నిలిచాడు. కపిల్ దేవ్, ఇయాన్ బోథమ్(ఇంగ్లండ్), డేనియల్ వెటోరి(న్యూజిలాండ్) మాత్రమే జడేజా కంటే ముందు ఈ ఫీట్ సాధించాడు. అంతేకాకుండా టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్టార్మ్ స్పిన్నర్లలో జడేజా మూడో స్థానంలో నిలిచాడు. రంగన హెరత్(శ్రీలంక) 433 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా.. డేనియల్ వెటోరి(న్యూజిలాండ్) 362 వికెట్లు, రవీంద్ర జడేజా(భారత్) 350 వికెట్లు, డెరెక్ అండర్ వుడ్(ఇంగ్లండ్) 297 వికెట్లు, తైజుల్ ఇస్లామ్(బంగ్లాదేశ్) 271 వికెట్లు ఈ జాబితాలో ఉన్నారు. టెస్ట్‌ల్లో కనీసం 125 వికెట్లు తీసిన లెఫ్టార్మ్ స్పిన్నర్లలో సౌతాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్(56.4) తర్వాత జడేజా(58.1) రెండో అత్యుత్తమ స్ట్రైక్‌రేట్‌ను కలిగి ఉండటం మరో విశేషం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు ఆలౌటైంది. దేవదత్ పడిక్కల్(230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 167) సెంచరీతో రాణించగా.. కేఎల్ రాహుల్(175 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 82) శతకాన్ని చేజార్చుకున్నాడు. ధ్రువ్ జురెల్(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య(4/109) నాలుగు వికెట్లు తీయగా.. కేశర నువాంత(3/175) మూడు వికెట్లు పడగొట్టాడు. అసితా ఫెర్నాండో(2/63) రెండు వికెట్లు తీసాడు.అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 79.4 ఓవర్లలో 284 పరుగులకు ఆలౌటైంది. సోనాల్ దినుషా(100) సెంచరీతో చెలరేగగా.. నిరోషన్ డిక్‌వెల్లా(115 బంతుల్లో 7 ఫోర్లతో 80) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(4/76) నాలుగు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. దాంతో భారత్‌కు 178 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

# ఇంగ్లాండ్ చేతిలో భారత్‌కు ఓటమి

## హాకీ వరల్డ్‌కప్‌లో భారత్‌కు తొలి ఓటమి

## ఉత్కంఠభరితంగా కొనసాగిన మ్యాచ్

## 19న పాకిస్థాన్‌తో భారత్ మూడో మ్యాచ్

2026 హాకీ వరల్డ్‌కప్‌లో భారత్ పురుషుల జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. పూల్ డీలో భాగంగా సోమవారం ఇంగ్లాండ్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ 4-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో రౌండ్‌కు భారత్ అర్హత సాధించాలంటే తదుపరి పాకిస్థాన్‌పై మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ వేల్స్‌పై ఇంగ్లాండ్ గెలిస్తే, పాక్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నా సరిపోతుంది. పూల్ స్టేజ్‌లో భాగంగా ఆమ్‌స్టల్‌వీన్‌లోని వాగ్నర్ హాకీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. తొలి క్వార్టర్‌లో ఇంగ్లాండ్ జట్టు ప్రారంభంలోనే ఒక గోల్ చేసి 1-0 ఆధిక్యాన్ని సాధించింది. అయితే, రెండో క్వార్టర్‌లో భారత్ అద్భుతంగా పుంజుకుంది. ఏకంగా రెండు గోల్స్ సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ ద్వారా ఒక గోల్ చేయగా, అదే క్వార్టర్‌లో దిల్‌ప్రీత్ సింగ్ మరో గోల్ చేసి భారత్‌కు 2-1 ఆధిక్యాన్ని అందించారు. అయితే మూడో క్వార్టర్‌లో ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టు బలంగా పుంజుకుంది. ఆ జట్టు కొంతసేపటికే భారత్ స్కోరును సమం చేసింది. అంతేకాకుండా అదే దూకుడును ప్రదర్శించడంతో 3-2తో లీడ్‌లోకి దూసుకెళ్లింది. నాలుగో క్వార్టర్‌లో భారత్‌కు కోలుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. అదే ఊపులో ఉన్న ఇంగ్లాండ్ ఇంకో గోల్ చేసి తమ ఆధిక్యాన్ని 4- 2కు పెంచుకుంది. ఇంగ్లాండ్ తరఫున స్టువర్ట్ రష్‌మెర్, హెన్రీ క్రాఫ్ట్, నికోలస్ బండూరక్ చివరి మూడు గోల్స్ సాధించారు. చివరి నిమిషాల్లో భారత్ పోరాట పటిమను ప్రదర్శించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో మ్యాచ్ 4- 2తో ముగిసింది. ఇక ఈ టోర్నీలో భారత్ తమ మూడో మ్యాచ్ పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ ఆగస్టు 19న ఉండనుంది. కాగా, ఈ మ్యాచ్ ఆరంభమైన తీరు చూస్తే భారత్ సరికొత్త చరిత్ర సృష్టించేలాగే కనిపించింది. ఎందుకంటే 1994 నుంచి ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను భారత్ ఓడించలేదు. ఈ మ్యాచ్‌లో గెలుపు పక్కా అనుకున్నారంతా. కానీ అసలైన సమయంలో ఇంగ్లాండ్ పుంజుకోవడంతో టీమ్ఇండియాకు ఓటమి తప్పలేదు. అయితే పారిస్ ఒలింపిక్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో మాత్రం ఇంగ్లాండ్‌ను టీమ్ఇండియా ఓడించింది. ఇరుజట్లు కూడా తమ ప్రారంభ మ్యాచ్‌లలో విజయం సాధించి రెండో గేమ్‌లో అడుగుపెట్టాయి. భారత్ తమ తొలి మ్యాచ్‌లో వేల్స్‌ను 3-1తో ఓడించి (ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేశాడు) ప్రపంచ కప్‌లో శుభారంభం చేసింది. మరోవైపు పాకిస్థాన్‌ను 4-1 తేడాతో ఇంగ్లాండ్ ఓడించింది. దీంతో గ్రూప్ డీలో ఇంగ్లాండ్ టాప్‌లో కొనసాగుతోంది. రెండు మ్యాచ్‌లు ఆడగా, రెండింట్లోనూ విజయం సాధించిన ఆ జట్టు 6 పాయింట్లతో టాప్‌లో ఉంది.




రెండింట ఒకదాంట్లో నెగ్గిన భారత్ (3 పాయింట్లు) రెండో ప్లేస్‌లో ఉంది. ఆ తర్వాత ఒక్కో పాయింట్‌తో వేల్స్, పాకిస్థాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే పట్టికలో టాప్ 2లో నిలిచిన జట్లు మాత్రమే తదుపరి దశకు చేరుకుంటాయి.

# భారత్‌కు భారీ ఆధిక్యం!

## శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 284 పరుగులకు ఆలౌట్

## సోనాల్ దినుషా సెంచరీ.. రాణించిన నిరోషన్ డిక్‌వెల్లా

## నాలుగు వికెట్లతో అదరగొట్టిన బౌలర్ మానవ్ సుతార్

## భారీగా వర్షం రావడంతో ముగిసిన మూడో రోజు ఆట..

శ్రీలంకతో తొలి టెస్ట్‌లో భారత్‌కు భారీ ఆధిక్యం లభించింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 79.4 ఓవర్లలో 284 పరుగులకు కుప్పకూలింది. సోనాల్ దినుషా(100) సెంచరీతో చెలరేగగా.. నిరోషన్ డిక్‌వెల్లా(115 బంతుల్లో 7 ఫోర్లతో 80) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(4/76) నాలుగు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. అంతకుముందు 460/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు కుప్పకూలింది. దేవదత్ పడిక్కల్(230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 167) సెంచరీతో రాణించగా.. కేఎల్ రాహుల్(175 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 82) శతకాన్ని చేజార్చుకున్నాడు. ధ్రువ్ జురెల్(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.

శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య(4/109) నాలుగు వికెట్లు తీయగా.. కేశర నువాంత(3/175) మూడు వికెట్లు పడగొట్టాడు. అసితా ఫెర్నాండో(2/63) రెండు వికెట్లు తీసాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు భారత బౌలర్లు షాకిచ్చారు. సిరాజ్, జడేజా, మానవ్ సుతార్ నిప్పులు చెరగడంతో శ్రీలంక 90 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. దాంతో శ్రీలంక 99/5 స్కోర్‌తో లంచ్ బ్రేక్ కు వెళ్లింది. తొలి సెషన్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయిం చింది. రెండో సెషన్‌లో సొనాల్ దినుషా, నిరోషణ్ డిక్‌వెల్లా శ్రీలంకను ఆదుకున్నారు. అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో నిరోషన్ డిక్‌వెల్లా 67 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. దినుషా 92 బంతుల్లో అర్థశతకాన్ని అందుకున్నాడు. దాంతో శ్రీలంక 215/5 స్కోర్ టీ బ్రేక్‌కు




వెళ్లింది. దినుషా, డిక్‌వెల్ల అద్భుత బ్యాటింగ్‌తో రెండో సెషన్‌లో శ్రీలంకనే పైచేయి సాధించింది.ఆఖరి సెషన్‌లో భారత బౌలర్లు జూలు విధిల్చారు. 146 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. సెంచరీ దిశగా సాగిన నిరోషన్ డిక్‌వెల్లా(80)ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో మ్యాచ్ భారత్‌వైపు మలుపు తిరిగింది. ఆ వెంటనే కేశర నువాంత(2)ను జడేజా ఔట్ చేయగా.. ప్రబాత్ జయసూర్య (10)ను మానవ్ సుతార్ వెనక్కిపంపాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు సోనాల్ దినూషా.. 167 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ మరుసటి బంతికే అతన్ని జడేజా ఎల్బీగా పెవిలియన్ మార్చా డు. లాహిరు కుమార(10)ను మానవ్ సుతార్ ఔట్ చేయడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌కు తెరపడింది. ఆ వెంటనే వర్షం రావడంతో అంపైర్లు మూడో రోజు ఆటను ముగించారు. నాలుగో రోజు ఆటలో భారత్ తొలి సెషన్‌లోనే 130 పరుగులు చేసి శ్రీలంక ముందు 300 ప్లస్ రన్స్ లక్ష్యాన్ని నమోదు చేయాలి. అప్పుడే ఈ మ్యాచ్ భారత్ వశమవుతోంది. వర్షం అంతరాయం కలిగిస్తున్న నేపథ్యంలో చాలా తెలివిగా ఆడాల్సిన అవసరం ఉంది.

మంగళవారం,
ఆగస్టు 18, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# అల్లు అరవింద్ కామెంట్స్ పై యశ్ స్పందన

**అందరి కష్టం తోడైతేనే మంచి అవుట్‌పుట్ వస్తుందన్న యశ్**



'కేజీఎఫ్' చిత్రంతో దేశ వ్యాప్తంగా అద్భుతమైన గుర్తింపు తెచ్చుకున్న కన్నడ రాకింగ్ స్టార్ యశ్... ప్రస్తుతం తన రాబోయే చిత్రం 'టాక్సిక్' ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో, గతంలో అల్లు అరవింద్ తనను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఒక ఇంటర్వ్యూలో సుదీర్ఘంగా స్పందించారు. కేజీఎఫ్ చిత్రం తన కెరీర్‌ను మలుపు తిప్పిందనే విషయాన్ని ఒప్పుకుంటూనే, ఒక సినిమా విజయం, దానికి వచ్చే గుర్తింపుపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.ఒక సినిమా వల్ల నిర్మాత కంటే హీరోకే ఎక్కువ గుర్తింపు వస్తుందనే అంశంపై యశ్ మాట్లాడుతూ... విజయం అనేది కేవలం నిర్మాతకు లేదా ఒక్క వ్యక్తికి మాత్రమే సొంతం కాదని స్పష్టం చేశారు. క్యారెక్టర్ ఆర్టిస్టుల నుంచి రచయితల వరకు అందరి కష్టం తోడైతేనే మంచి అవుట్‌పుట్ వస్తుందని, ప్రధాన పాత్రలో నటించేవారు సరిగ్గా చేయలేకపోతే సినిమా కచ్చితంగా విజయం సాధించదని తెలిపారు. ప్రేక్షకుల నిర్ణయం ఎప్పుడూ తప్పు కాదని, ఎవరి శ్రమకు తగిన గౌరవం వారికి ఇవ్వడంలో ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఎంతటి స్టార్ హీరో తలరాతనైనా శుక్రవారం విడుదలయ్యే ఆ ఒక్క రోజే నిర్ణయిస్తుందని, సినిమా ఆడకపోతే 'పాన్-ఇండియా' ట్యాగ్ కూడా మాయమైపోతుందని వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా, 2023లో ఓ సినిమా వేడుకలో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ "కేజీఎఫ్ కంటే ముందు యశ్ ఎంతమందికి తెలుసు?" అని ప్రశ్నిస్తూ, భారీ నిర్మాణ విలువలే ఆ సినిమా అంత పెద్ద హిట్ అవ్వడానికి కారణమని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఈ కామెంట్స్ పై యశ్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, తాజాగా యశ్ స్పందిస్తూ.. ఇతరుల వ్యాఖ్యలు లేదా కామెంట్లు తన వ్యక్తిత్వాన్ని ఏమాత్రం మార్చలేవని తేల్చి చెప్పారు.

# అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుంది మరి!

ఒకప్పుడు మీనా .. రంభ .. నగ్మా వంటి బొద్దుగా ఉన్న బ్యూటీలు తెలుగు తెరను ఒక ఊపు ఊపేశారు. స్టార్ హీరోలతో కలిసి వరుస విజయాలను అందుకుంటూ, తమ కెరియర్ ను పరుగులు తీయించారు. అలా కాస్త బొద్దుగా కనిపిస్తూ .. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో ఈ మధ్య కాలంలో యూత్ ను ఆకట్టుకున్న బ్యూటీగా రితికా నాయక్ కనిపిస్తుంది. 'మిరాయ్' సినిమాలో ఈ సుందరిని చూసిన కుర్రాళ్లు, థియేటర్స్ దగ్గరే మనసులు పోగొట్టుకున్నారు. ఈ ముద్దుగుమ్మ నెలకో సినిమా చేస్తే బాగుండునే అనుకున్నారు. కానీ 'మిరాయ్' మాదిరిగానే తనకి బాగా నచ్చే కంటెంట్ కోసం రితికా ఎదురుచూస్తూ వచ్చిందనే విషయం, 'కొరియన్ కనకరాజు' రిలీజ్ తరువాతనే అర్థమవుతోంది.

రీసెంటుగా విడుదలైన ఈ సినిమా, అనూహ్యమైన రెస్పాన్స్ ను అందుకుంది. కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్న వరుణ్ తేజ్ కి ఈ సినిమా ఫలితం ఊరటను ఇచ్చింది .. కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సినిమాలోను నటన పరంగా .. గ్లామర్ పరంగా రితికా మంచి మార్కులు కొట్టేసింది. అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుందని అనిపించింది. కొంత కాలంగా టాలీవుడ్ లో హీరోయిన్స్ వైపు నుంచి సందడి తగ్గిందనే చెప్పాలి. ఒకటి రెండు సినిమాలు చేసుకుపోతున్నారే తప్ప, నిలకడగా ఎవరూ సక్సెస్ లు సాధించలేకపోతున్నారు. టాప్ త్రీ .. టాప్ 5 అంటూ గతంలో మాదిరిగా ఒక జాబితా చూసుకుంటే, ఎవరూ కనిపించని ఒక గందరగోళం ఉంది. అలాంటి పరిస్థితుల్లో మరో భారీ హిట్ ను అందుకున్న రితికా, మరిన్ని అవకాశాలతో బిజీ అవుతుందేమో చూడాలి.



# హీరోకి తగ్గ ఫ్యాన్స్..

**సామాజిక సేవలో అల్లు అర్జున్ అభిమానుల రికార్డు**



అభిమాన సంఘాలు అంటే కేవలం తమ హీరో సినిమాలను ప్రమోట్ చేయడానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతోనూ ముందుండొచ్చని ఐకాన్ స్టార్ 'అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్' (ఆఫా) నిరూపిస్తోంది. దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వస్థ్ నారీ వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా 'ఆఫా' ఓ అరుదైన మైలురాయిని చేరుకుంది.

దేశంలోని ఏడు రాష్ట్రాల్లో 400కు పైగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, సుమారు లక్ష మంది యువతులకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించింది. యువతులు, బాలికలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో అల్లు అర్జున్ అభిమానులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేవలం సినిమాలపైనే కాకుండా సామాజిక అంశాలపై కూడా దృష్టి సారిస్తున్న 'ఆఫా' సభ్యుల కృషికి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# భారత్‌లో 'స్పైడర్ మ్యాన్' వసూళ్ల సునామీ..

**రూ. 500 కోట్లు కొల్లగొట్టిన హాలీవుడ్ చిత్రం..**

హాలీవుడ్ స్టార్స్ టామ్ హాలండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటించిన సూపర్ హీరో చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. జులై 31న విడుదలైన ఈ సినిమా, అంచనాలకు మించి భారీ విజయాన్ని నమోదు చేస్తూ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద 2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 19,120 కోట్లు) మార్క్‌ను దాటింది. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసీయూ) నుంచి 38వ చిత్రంగా వచ్చిన ఈ సినిమా, కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది.

ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా సంస్థ 'ది హాలీవుడ్ రిపోర్టర్' కథనం ప్రకారం.. ఈ చిత్రం ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 2.02 బిలియన్ డాలర్లను వసూలు చేసింది. కేవలం గ్లోబల్ మార్కెట్‌లోనే కాకుండా భారతీయ బాక్సాఫీస్ వద్ద కూడా ఈ చిత్రం ప్రభంజనం సృష్టించింది. ఇండియాలో రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, ఇక్కడ అత్యధిక వసూళ్లు రాబట్టిన హాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. భారీ విజయాలు సాధించిన క్రిస్టోఫర్ నోలన్ చిత్రం 'ది ఒడిస్సీ', 'అబ్సెషన్' రికార్డులను ఇది బద్దలు కొట్టింది. డెస్టిన్ డానియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో టామ్ హాలండ్ మరోసారి స్పైడర్ మ్యాన్‌గా అద్భుతమైన నటన కనబరిచారు. జెండయా... మిచెల్ జోన్స్-వాట్సన్ పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో స్పైడర్ మ్యాన్ ఒక కొత్త, శక్తిమంతమైన ప్రతినాయకుడిని ఎదుర్కోవడమే కాకుండా, శారీరకంగా ఊహించని మార్పులకు లోనవుతాడు. ఈ కాన్సెప్ట్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.



# బోనాలపై ట్రోలింగ్..

**కన్నీళ్లు పెట్టుకున్న నటి ఫరియా అబ్దుల్లా**




ప్రముఖ నటి, 'జాతి రత్నాలు' ఫేమ్ ఫరియా అబ్దుల్లా సోషల్ మీడియాలో భావోద్వేగానికి లోనయ్యారు. బోనాల పండుగలో పాల్గొన్నందుకు తనను ట్రోల్ చేస్తున్న వారిపై స్పందిస్తూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. ద్వేషాన్ని ప్రేమతోనే జయిస్తానని, తన కుటుంబ నేపథ్యాన్ని వివరిస్తూ ఓ సుదీర్ఘ వీడియోను పోస్ట్ చేశారు. ఇటీవల హైదరాబాద్ పాతబస్తీలోని మీర్ ఆలం మండిలో ఉన్న శ్రీ మహాకాళేశ్వర అమ్మవారి ఆలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఫరియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సంప్రదాయ దుస్తుల్లో బంగారు బోనం ఎత్తుకొని, డప్పు చప్పుళ్లకు ఉత్సాహంగా నృత్యం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అయితే, ముస్లిం నేపథ్యం ఉన్న ఫరియా హిందూ పండుగలో పాలుపంచుకోవడాన్ని సోషల్ మీడియాలోని కొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆమెను 'కాఫిర్' (మత విశ్వాసం లేని వ్యక్తి) అని సంబోధిస్తూ, మతానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారంటూ దారుణంగా ట్రోల్ చేశారు. ఈ ట్రోలింగ్‌పై ఫరియా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో కన్నీళ్లు పెట్టుకున్నారు. "మా నాన్న (సంజయ్ అబ్దుల్లా) పుట్టుకతో హిందువు. ఆయన ఇస్లాం సిద్ధాంతాలు నచ్చి ఆ మతంలోకి మారారు. ఒక మతాన్ని అంతగా ఇష్టపడి స్వీకరించిన వ్యక్తి నన్ను పెంచినప్పుడు, నాకు అందులోని మంచి విషయాలే కనిపించాయి" అని ఆమె భావోద్వేగంగా చెప్పారు. "నన్ను 'కాఫిర్' అని పిలుస్తూ ద్వేషించే వారికి కూడా మంచి జరగాలనే కోరుకుంటాను. నేను ద్వేషాన్ని ప్రేమతోనే ఎదుర్కొంటాను" అని స్పష్టం చేశారు.

ప్రకృతిలోని చెట్లు, పుట్టలు, సీతాకోకచిలుకలు.. ఇలా ప్రతి అంశంలో తాను దైవాన్ని చూస్తానని ఫరియా తెలిపారు. అన్నింటిలో భగవంతుడిని చూడకపోతే జీవితంలో చాలా కోల్పోతామన్నారు. తన ప్రేమను, భావ ప్రకటన స్వేచ్ఛను ఎవరూ ఆపలేరని, ఇదే తన తిరుగుబాటు అని ఆమె తేల్చిచెప్పారు. ఫరియాకు మద్దతుగా నటి లక్ష్మీ మంచుతో పాటు పలువురు నెటిజన్లు, అభిమానులు నిలుస్తున్నారు.



# ముంతాజ్ ఐకానిక్ లుక్‌ను గుర్తు చేసిన శోభిత..

: టాలీవుడ్ హాట్ బ్యూటీ శోభితా ధూళిపాళ్ల గ్లోబల్ స్థాయిలో తనదైన స్టైల్‌తో మెప్పిస్తు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొత్త ఫోటోలు ఇప్పుడు నెట్టింట సంచలనం సృష్టిస్తున్నాయి. కాంతివంతమైన ఆరెంజ్ రంగు సారీలో వింటేజ్ వైబ్స్, మోడరన్ గ్లామర్ కలగలిపిన రూపంతో అందరినీ ఆకట్టుకున్నారు. బాలీవుడ్ ఐకానిక్ నటి ముంతాజ్ క్లాసిక్ శారీ లుక్‌ను రీక్రియేట్ చేస్తూ ఆమె ఇచ్చిన పోజులు ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త గోల్స్ ఇస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..ఆరెంజ్ ఛార్మింగ్‌తో కేక పెట్టిస్తున్న పిక్స్: పచ్చని ప్రకృతి నేపథ్యం ముందు శోభితా ఆరెంజ్ రంగు బంధేజ్ పాటర్న్ చీరలో, దానికి తగినట్లుగా డిజైన్ చేసిన బ్యాక్‌లెస్ బ్లౌజ్‌లో మెరిసిపోయారు. ఇక సూర్యాస్తమయం వెలుగులో ఆమె కట్టిన చీర, ఎంబ్రాయిడరీ బోర్డర్ కాంతివంతంగా మెరుస్తూ రాయల్ లుక్‌ను ఇచ్చాయి. ఈ ఫొటోషూట్‌లో శోభితా నవ్వు, ఆమె ఒలికించిన సొగసు కుర్రకారును మైమరపిస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వినూత్నమైన ఆ స్ఫూర్తి: ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ శోభితా రాసుకొచ్చిన క్యాప్షన్ మరింత ఆసక్తికరంగా మారింది. "ఆరెంజ్ ట్యాంగ్, పింట్రెస్ట్‌లో ముంతాజ్ చీర పిక్, సూర్యాస్తమయం, నిన్న రాత్రి ఫ్రిజ్‌లో దాచిన గాజర్ కా హల్వా, మరియు ససురాల్ గెందా ఫూల్ పాట.. వీటి నుంచే నాకు ఈ లుక్ స్ఫూర్తి లభించింది" అంటూ సరదాగా చెప్పుకొచ్చారు. ఇక ప్రతి అంశాన్ని తన శైలికి అనుగుణంగా మలచుకుని అద్భుతంగా మెరిశారు.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com